Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక


రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఉండదు
2లో

**విలేఖరులు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 307 పేజీలు : 08, వెల రూ. 4 రూ/ గురువారం 04- 06 - 2026
PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,



## ‘చెత్త పన్ను’ రద్దు చేశాం

- పురపాలక శాఖ మంత్రి నారాయణ
- రూ.21 వేల కోట్లతో పురపాలక అభివృద్ధి
- చెత్త పన్నును రద్దు చేసి ఊరటనిచ్చిన కూటమి సర్కార్
- విజయవాడలో మున్సిపల్ అధికారులతో మంత్రి నారాయణ వర్క్‌షాప్
- గడువులోగా చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం

**అమరావతి :** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై మోపిన ‘చెత్త పన్ను’ భారాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని పురపాలక శాఖ మంత్రి - మిగతా 2 లో

# కోటి మందితో యోగాంధ్ర-2026

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన
- జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ‘యోగా ఫర్ హెల్తీ ఏజింగ్’ థీమ్‌తో యోగాంధ్ర-2026 కార్యక్రమం
- పర్యాటక కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర కోసం రూ.10 కోట్ల బడ్జెట్, ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- జూన్ నెలను ‘యోగా నెల’గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



**అమరావతి :** రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది భాగస్వామ్యంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ‘యోగాంధ్ర-2026’ పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జూన్ 21న జరిగే ఈ కార్యక్రమ నిర్వహణ, లక్ష్యాలపై ఆయన అమరావతిలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా అని, దానిని ప్రజా ఉద్యమంగా మార్చి ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఏడాది ‘యోగా ఫర్ హెల్తీ ఏజింగ్’ (వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించడం) థీమ్‌తో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. “యోగా కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా మార్చుకోవాలి. ఈ లక్ష్యంతో జూన్ నెలను ‘యోగా నెల’గా ప్రకటిస్తున్నాం. జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయి” అని వివరించారు. ప్రధాన కార్యక్రమం అమరావతిలో కృష్ణానది పశ్చిమ బైపాస్ వంతెనపై 25 వేల మందితో - మిగతా 2 లో

## అభివృద్ధి గురించి ఆలోచించకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- పొట్టి శ్రీరాములు విగ్రహానికి పవన్‌కల్యాణ్ పుష్పాంజలి
- ఆ మహనీయుని బలిదానం కారణంగా ఏపీకి ఉనికి ఏర్పడింది
- వైఎస్సార్సీపీ వచ్చాక రాజకీయాల్లో కులదూషణలు మరింత పెరిగాయని విమర్శ




**అమరావతి :** భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడేందుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహానుభావులను కుల చట్రాల్లో బంధించటం బాధాకరమని డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇప్పటికీ ‘తెలంగాణ’ అనే భావోద్వేగం ఉందని మన రాష్ట్రంలో మాత్రం ఇంకా కులం పరిధిలోనే ఉండిపోయామని తన ఆవేదనను వెలిబుచ్చారు. అమరావతిలోని పొట్టి శ్రీరాములు స్మృతివనం సందర్శించి ఆయన విగ్రహానికి పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు. - మిగతా 2 లో

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం 21 మంది సజీవ దహనం



- లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు
- 37 మందిని కాపాడిన పోలీసులు
- మంటల్ని అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
- చినపోయిన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని

2 లో

## కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం



- ప్రమాణం చేయించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్
- కొలువుదీరిన కొత్త ప్రభుత్వం
- హాజరైన రాహుల్, ఖర్గే
- కేబినెట్లో సిద్ధరామయ్య తనయుడికి చోటు
- ప్రమాణానికి ముందు డీకేకు ఫోన్ చేసిన సోనియా గాంధీ
- అందరినీ కలుపుకుని పనిచేస్తానని సోనియాకు హామీ ఇచ్చిన డీకే శివకుమార్
- ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న పరమేశ్వర!

**బెంగళూరు :** కర్ణాటకలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్ భవన్‌లోని గ్లాస్‌హౌస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ డీకే శివకుమార్‌తో ప్రమాణం చేయించారు. అలాగే సీనియర్ నేత జి.పరమేశ్వర్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఇద్దరితోపాటు మరో 12 మంది మంత్రులుగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య, కేరళ సీఎం సతీశన్, తెలంగాణ - మిగతా 2 లో



## సరికొత్త సైజుల్లో మద్యం సీసాలు

- 150మి.లీ, 200మి.లీ బాటిళ్లకు ఎక్సైజ్ శాఖ అనుమతి!
- కొత్త సైజుల్లో మద్యం సీసాలకు ఏపీ ప్రభుత్వం అనుమతి
- 150మి.లీ, 200మి.లీ సీసాలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు
- ధరల విషయంలో మార్పులు ఉండబోవన్న అధికారులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తీసుకున్న సరికొత్త నిర్ణయం ఇప్పుడు మద్యం ప్రియుల మధ్య హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో ఇకపై సరికొత్త - మిగతా 2 లో

## ముంచుకొస్తున్న సూపర్ ఎల్ నినో ముప్పు - యూఎన్ వార్నింగ్

- ఎల్ నినోకు సంబంధించి తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన ఐక్యరాజ్యసమితి
- దశాబ్దాల కాలంలో ఇదే అత్యంత తీవ్రమైనదిగా అంచనా
- పసిఫిక్ మహాసముద్రం అడుగుభాగంలో నీటి ఉష్ణోగ్రతలు ఏకంగా 6 డిగ్రీల సెల్సియస్ మేర పెరిగాయి



**ఢిల్లీ :** రానున్న కొన్ని వారాల్లో ప్రపంచ వాతావరణాన్ని సమూలంగా మార్చేయగల ‘ఎల్ నినో’ ముంచుకొస్తోందని ఐక్యరాజ్యసమితి తీవ్రస్థాయిలో హెచ్చరించింది. ఇప్పటికే - మిగతా 2 లో

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు



- జూన్ 5 నుంచి కొత్త రేట్లు!
- భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ
- పెరగనున్న స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు
- శాస్త్రీయ పద్ధతిలో విలువలు సవరించినట్టు తెలిపిన మంత్రి పొంగులేటి
- వాస్తవ ధరలకు అనుగుణంగా మార్పులు చేసినట్టు వెల్లడి

**హైదరాబాద్ :** తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు మరింత భారం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలను జూన్ 5వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రకటించారు. వాస్తవ - మిగతా 2 లో




## కేసీఆర్ పోరాటం లేకపోతే తెలంగాణ సాకారం అయ్యేది కాదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ కంటే ఏ రాష్ట్రమైన ఎక్కువ సాధించిందని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా
- కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని ధైర్యంగా చెప్పిన ఏకైక నేత
- ప్రతి వ్యక్తి తాను పుట్టినగడ్డ చరిత్ర తెలుసుకోవాలన్న కేటీఆర్

**హైదరాబాద్ :** తెలంగాణ కథలో నంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆనాడు బలవంతంగా తెలంగాణ, ఆంధ్రాను కలిపి ంది వారేనని, తెలంగాణ - మిగతా 2 లో

# పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ
- తెలంగాణలో పెట్టుబడులు, వాణిజ్యంపై ప్రధానంగా చర్చలు
- ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం
- పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ హామీ



**హైదరాబాద్ :** తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ - మిగతా 2 లో

# సంపాదకీయం

## లెక్కల్లో దాగుడుమూతలు

గణాంకాలపై ఎందరికెన్ని ఫిర్యాదులున్నా, ఎవరెంత వేళాకోళం చేసినా ప్రభుత్వ విధానాల రూపకల్పనకూ, అమల్లోవున్న విధానాల దిద్దుబాటుకూ అవే ఆధారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ మూడు రోజుల క్రితం విడుదల చేసిన జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే(ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) చూస్తే మన దేశం ఏయే రంగాల్లో మెరుగుపడింది, ఇంకెన్ని రంగాల్లో సవరించుకోవాల్సిన అవసరముంది అనే విషయాలు తెలుస్తాయి. 1992--93లో విడుదల చేసిన తొలి సర్వేనుంచీ చూస్తే తాజాగా విడుదలైన సర్వే ఆరోది. దేశవ్యాప్తంగా 715 జిల్లాల్లో నిర్వహించిన ఈ సర్వే మాతా--శిశు ఆరోగ్యం, బాలల పౌష్టికాహారం, ఆరోగ్య బీమా వగైరాల్లో మన దేశం ముందడుగు వేసిందని చాటుతోంది. ఇది సమగ్రమైనదనీ, అత్యుత్తమ నాణ్యతతో కూడిన గణాంకాలు రాబట్టడానికి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నామనీ ఆ నివేదిక వివరిస్తోంది. 2030 నాటికి ప్రపంచ దేశాలన్నీ సాధించి తీరాల్సిన వాటిగా ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ఎంత చేరువలో ఉన్నాం... ఎంత దూరంలో ఉన్నాం అనేది తెలుసుకోవటం, తగువిధంగా సవరించుకోవటం ఈ గణాంకాల ఉద్దేశం. గత నివేదికతో పోలిస్తే ఆసుపత్రుల్లో శిశుజననాల శాతం పెరిగిందనీ(88.6 శాతం నుంచి 90.6 శాతానికి), ప్రసవానికి ముందు ఆరోగ్య పరిరక్షణ 95.9 శాతానికి చేరుకుందనీ, సంతాన సాఫల్యత రేటు స్థిరంగా 2.0 దగ్గరుందనీ, పౌష్టికాహారలోపం తగ్గిందనీ, ఏడాది--రెండేళ్లమధ్య వయసుండే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల శాతం 87.1 శాతానికి చేరుకుందనీ నివేదిక వివరిస్తోంది. అసలు తొలి ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ నివేదికకూ, తాజా నివేదికకూ చూస్తే స్పష్టమైన పురోగతి కనిపిస్తుంది. అప్పట్లో కేవలం 40 శాతం ప్రసవాలు మాత్రమే ఆసుపత్రుల్లో జరిగేవి. అవి ఇప్పుడు 90 శాతానికి పెరగటం చిన్న విషయమేం కాదు.అయితే గణాంకాలు ఏం చెబుతున్నాయన్నది కాదు... ఏం చెప్పటం లేదన్నది ముఖ్యమని నిపుణులంటారు. ఆ కోణంలో ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ నివేదిక నిరాశపరుస్తుంది. గత నివేదికకూ, ఇప్పటికీ చూసినా ఎన్నో అంశాల దాటవేత తెలుస్తుంది. గత నివేదికకు మొత్తం 131 సూచీలుంటే ఇప్పుడవి 101కి తగ్గాయి. అంటే అనేక అంశాలను ఈ సర్వే పూర్తిగా విస్మరించిందన్నమాట! శిశువులు, పిల్లల మరణాల రేటైనా, కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలైనా, హెచ్‌ఐవిపై అవగాహన కల్పించటమైనా ఇందులో కనబడవు. అవి సర్వే చేయదగ్గ అంశాలు కాదనిపించటంలోని సహేతుకత ఏమిటో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖకే తెలియాలి. ఒకవేళ వేరే గణాంకాల కోసం విడిగా సర్వే చేసివుంటే ఆ సంగతి చెప్పాలి. 2015--16 సంవత్సరంలో విడుదలైన నాలుగో నివేదికలో వంటగ్యాస్ వినియోగం 43.8 శాతం మేర ఉంటే ఆ తదుపరి సర్వే నాటికి అది 58.6 శాతానికి పెరిగిందని వెల్లడైంది. అటు తర్వాత కేంద్రం కోట్ల సంఖ్యలో అదనపు కనెక్షన్లు మంజూరు చేసింది.

## కోటి మందితో యోగాంధ్ర-2026

**మొదటిపేజీ తరువాయి -** నిర్వహిస్తామని, ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మందితో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో పాటు ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి 56 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించి 'యోగా-టూరిజం'ను ప్రోత్సహిస్తామన్నారు. యోగాంధ్ర-2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించామని, స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను, 2.50 లక్షల మంది ట్రైనర్లను తయారు చేయడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సలహాలు, సేవలు తీసుకుంటున్నామని, ఆయన రూపొందించిన 168కి పైగా వీడియోలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 81424 04888 వాట్సాప్ నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా yogandhra.ap.gov.in పోర్టల్‌ను ప్రారంభించామని, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్, బ్రహ్మకుమారీస్ వంటి సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటున్నట్లు సీఎం వెల్లడించారు. గతేడాది యోగాంధ్ర కార్యక్రమానికి 2.44 కోట్ల మంది నమోదు చేసుకున్న స్ఫూర్తితో ఈసారి కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేసి, యోగాను 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీలో సరికొత్త సైజుల్లో మద్యం సీసాలు

**మొదటిపేజీ తరువాయి -** పరిమాణాల్లో 150మి.లీ మరియు 200మి.లీ మద్యం సీసాలు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం కాకుండా, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఈ కొత్త సైజుల్లో మద్యం సీసాలను తయారు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ పలు ప్రముఖ లిక్కర్ తయారీ కంపెనీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కంపెనీల అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించిన ఎక్సైజ్ శాఖ, పాత నిబంధనలను సవరిస్తూ తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నూతన ఉత్తర్వులలో భాగంగా, కొత్త పరిమాణాల్లో వచ్చే మద్యం బాటిళ్లకు సంబంధించి ఒక కేసులో (బాక్స్) ఖచ్చితంగా ఎన్ని సీసాలు ఉండాలి అనే ప్యాకింగ్ నిబంధనలను కూడా ఎక్సైజ్ శాఖ స్పష్టంగా ఖరారు చేసింది. అయితే, కొత్త సైజుల్లో మద్యం వస్తున్నప్పటికీ ధరల విషయంలో ఎలాంటి అదనపు మార్పులు ఉండబోవని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం మార్కెట్లో అమల్లో ఉన్న ధరల విధానమే ఈ కొత్త పరిమాణంలోని సీసాలకు కూడా వర్తించనుంది. కాగా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 90మి.లీ, 180మి.లీ, 375మి.లీ, 750మి.లీ మరియు లీటర్ బాటిల్స్ విక్రయాలు సాగుతుండగా.. త్వరలోనే ఈ జాబితాలోకి 150మి.లీ, 200మి.లీ సీసాలు కూడా అధికారికంగా చేరనున్నాయి,

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం, 21 మంది సజీవ దహనం

**మొదటిపేజీ తరువాయి -** ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 21 మంది సజీవ దహనమయ్యారు. అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి. 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు 40 మందిని కాపాడారు. మాలవీయనగర్‌లోని లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఉదయం 9 గంటల సమయంలో మంటలు చెలరేగుతున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు షార్ట్ సర్క్యూటే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం రూ.50 వేలు అందజేస్తామన్నారు.

## పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తాం

**మొదటిపేజీ తరువాయి -** కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు

**మొదటిపేజీ తరువాయి -** మార్కెట్ పరిస్థితులకు, ప్రభుత్వ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సవరణ కోసం ప్రభుత్వం శాస్త్రీయమైన, పారదర్శకమైన విధానాన్ని అనుసరించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్షేత్రస్థాయి అధ్యయనాలు, రిజిస్ట్రేషన్ల డేటా విశ్లేషణ, నిపుణుల కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పారిశ్రామిక వృద్ధి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని కొత్త విలువలను నిర్ధారించారు. కొత్త విధానం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లలోని అన్ని అంతస్తులకు ఒకే రకమైన విలువను వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అధిక విలువలు ఉన్నచోట్ల ఎలాంటి పెంపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ సహా కీలక ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస ధరలను నిర్ణయించారు. ఈ సవరణ ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఇది ఆస్తి కొనుగోలుదారులపై, పెట్టుబడిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ప్రజలపై అనవసర భారం పడకుండా హేతుబద్ధంగానే ఈ మార్పులు చేశామని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఉండదు

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులమంతా ఒక టీంగా పరిపాలన సాగిస్తున్నామని, ఐక్యంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వచ్చిన ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరిగినట్టుగా తెలంగాణలో ఉంటుందా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. ఇక్కడ అలాంటిదేమి లేదని, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులమంతా టీంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు సమర్ధవంతంగా నిర్వహించామని, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తమ ప్రభుత్వం పంటలను కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.

# 'చెత్త పన్ను' రద్దు చేశాం



**మొదటిపేజీ తరువాయి -** పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. గత పాలకులు ప్రజల నుంచి పన్నులు వసూలు చేశారని, కానీ ఊళ్లలో చెత్త కుప్పలను మాత్రం అలాగే వదిలేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. పురపాలక శాఖలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.21 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన ప్రకటన చేశారు. విజయవాడలో మున్సిపల్ అధికారులతో జరిగిన కీలక వర్క్‌షాప్‌లో మంత్రి ఈ విషయాలను వెల్లడించారు. విజయవాడలో మున్సిపల్ ఇంజనీర్లతో ఒక కీలక వర్క్‌షాప్ జరిగింది. పురపాలక, ప్రజారోగ్య శాఖల ఇంజనీర్లు దీనికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ విధానాలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. చెత్త పన్ను పేరుతో గత ఐదేళ్లుగా ప్రజలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. పన్నులు వేసినా పారిశుద్ధ్యం ఏమాత్రం మెరుగుపడలేదన్నారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిచ్చాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రాగానే ఆ చెత్త పన్నును పూర్తిగా రద్దు చేసిందని, దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ఊరట లభించిందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీల్లో జరుగుతున్న ఇంజనీరింగ్ పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థల్లో పనుల తీరుపై ఆయన సమీక్షించారు. పారిశుద్ధ్యంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 20వ తేదీన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమం ఉందని, ఈలోగా అన్ని పురపాలక సంస్థల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణాలు వేగవంతం కావాలన్నారు. ఎక్కడికక్కడ ఈ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి రావాలని, ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖలో రూ.21 వేల కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ పనుల్లో నాణ్యత ఉండాలని, పనుల వేగం కూడా చాలా ముఖ్యం అని మంత్రి స్పష్టం చేశారు. పనులు వేగంగా జరగాలంటే సమన్వయం ఎంతో అవసరమన్నారు. అధికారులు, గుత్తేదార్లు కలిసికట్టుగా పని చేయాలని, పరస్పరం అపార్థాలు లేకుండా సమన్వయం చేసుకోవాలన్నారు. ఒక పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, నిర్దేశించిన గడువులోగా పనులను కచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులతో నేరుగా సమావేశం కావడం మంచి పరిణామమని ఆయన అన్నారు. దీనివల్ల కింది స్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని చెప్పారు. అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు స్వయంగా తెలుసుకోవచ్చని, వాటిని అక్కడికక్కడే పరిష్కరించే అవకాశం కూడా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెండు 'చెత్త నుంచి విద్యుత్ తయారీ' ప్లాంట్లు ఉన్నాయని, ఇవి రెండూ విజయవంతంగా పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. కాకినాడ ప్లాంటు పనులు కూడా ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ఈ కాకినాడ ప్లాంటును అందుబాటులోకి తెస్తామన్నారు. "క్షేత్రస్థాయిలో వర్క్ చేయడంలో లోకల్‌గా ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. ల్యాండ్ ఇబ్బందులు రావచ్చు. ఏజెన్సీలతో ఏమైనా ప్రాబ్లమ్స్ ఉండొచ్చు. వాటన్నింటినీ డిస్కస్ చేసి, ఆ సమస్యలన్నీ పరిష్కరించేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహించాం. దీని ద్వారా అధికారుల నాలెడ్జ్ కూడా బాగా ఇంప్రూవ్ అవుతుంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 'అమృత్ 1.0' పనులను మధ్యలోనే ఆపేసింది. ఆ తర్వాత 'అమృత్ 2.0' కింద కేంద్రం నుంచి రూ.8,500 కోట్లు వచ్చాయి. ఆ పనులను కూడా ఆపేశారు. వచ్చిన ఆ డబ్బులన్నింటినీ ప్రభుత్వ ఖజానా నుంచి పక్కదారి పట్టించారు. అలాగే, 'స్వచ్ఛ భారత్' పథకం కింద రూ.3 వేల కోట్లు వస్తే, వాటిని కూడా వాడుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ నిధుల్లో మెజారిటీ భాగాన్ని పనుల కోసం ఉపయోగించామన్న పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ.

# అభివృద్ధి గురించి ఆలోచించకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

**మొదటిపేజీ తరువాయి -** ఈ సందర్భంగా తమ పార్టీ తరపున కులాలకు అతీతంగా మాట్లాడేందుకు సేనాగళం పేరుతో కమిటి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ కులం వారిని అదే కులం వారితో విమర్శించే విధానం పోవాలని వివరించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి కులం వెనక దాక్కునే సంస్కృతి వద్దని పవన్ అన్నారు. ఇకపై ఏ అంశాన్నయినా పార్టీ విధానంగానే మా నాయకులు ఎదుర్కొంటారని తెలిపారు. నిరుద్యోగం, అభివృద్ధి గురించి పట్టించుకోకుండా కులాల కుంపట్లు పెరిగాయని, ఈ వాతావరణానికి చెక్ పెట్టాలని జనసేన పార్టీ భావిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణా భూమి పుత్రుల జాగీరు కాదని ఎవరూ అనరని, కానీ అందులోకి రానివ్వమని చెప్పటం పైనే తాను అభ్యంతరం తెలిపానన్నారు. గద్దర్ వంటి వారు ఎప్పుడూ ఇలా ఎవరినీ రావొద్దని మాట్లాడలేదని గుర్తు చేశారు. ఆంధ్రా నాయకులు ఎవరూ వెళ్లి తెలంగాణాలో పోటీ చేయటం లేదని, తెలంగాణా భూమిపుత్రులు పోటీ చేస్తామంటే ఏంటి అభ్యంతరం అని ప్రశ్నించారు. ఇటీవలి పరిణామాల వెనక కుట్ర ఉందని చెప్పలేనని, విద్వేషాలకు ముగింపు పలకాలని భావిస్తున్నట్లు పవన్ చెప్పారు. కులదూషణలకు స్వస్తి చెప్పాలని సేనాగళం పేరుతో కమిటీ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. కులం గురించి ఎవరు మాట్లాడినా ఈ కమిటీ పెద్దలే మాట్లాడతారన్నారు. కొందరు నేతలు ఇష్టం వచ్చినట్లు తిట్టి కులం ముసుగులోకి వెళ్తున్నారన్నారు. నిన్నటి వ్యాఖ్యల్లో ముందస్తు వ్యూహం ఏమీ లేదన్నారు. నన్ను 20 ఏళ్లుగా తిడుతున్నారు, వాటిని పట్టించుకోనన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దారి తీసిందన్నారు. మహానాయకులను కులచట్రాల్లో బిగించడం రాజకీయాల్లో అలవాటుగా మారిందన్నారు. పొట్టి శ్రీరాములు బలిదానం కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు ఉనికి ఏర్పడిందని గుర్తు చేశారు. 2005 తర్వాత కులదూషణలను సున్నిత అంశాలుగా మార్చారన్నారు. వైఎస్సార్సీపీ వచ్చాక రాజకీయాల్లో కులదూషణలు మరింత పెరిగాయని గుర్తు చేశారు. ఎవరైనా తప్పు చేస్తే ఆ వ్యక్తిని నిందించాలి తప్ప అతడి కులాన్ని కాదని పవన్ హితవు పలికారు. కొన్నిచోట్ల కులసంఘాల నాయకులు లాభపడుతున్నారన్నారు. అన్ని కులాలు సహకరిస్తేనే నాయకులు అవుతారన్నారు. అభివృద్ధి గురించి ఆలోచించకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులదూషణలకు చరమగీతం పాడాలని నిర్ణయం




తీసుకున్నామన్నారు. గద్దర్ కుటుంబసభ్యులు అంటే తనకు చాలా ఇష్టమని పవన్ కల్యాణ్ అన్నారు. పాలసీలపై కేటీఆర్ మాట్లాడి ఉండవచ్చు, ఆయన నాకు మిత్రుడని పవన్ వివరించారు. విభజన రాజకీయాలకు స్వస్తి పలకాలి, ఎవరికీ మంచిది కాదన్నారు. కేటీఆర్, నేను అనేక విషయాలు మాట్లాడుకుంటాం, విభేదాలు ఏమీ లేవని పవన్ తేల్చిచెప్పారు. ఈ 12 ఏళ్లలో అనేకమంది ఏపీ కాంట్రాక్టర్లు తెలంగాణలో పని చేశారని పవన్ తెలిపారు. ఈ 12 ఏళ్లలో అనేకమంది తెలంగాణ కాంట్రాక్టర్లు ఏపీలో పని చేశారని గుర్తు చేశారు. నా సభకు అనుమతి ఇవ్వడం చిన్న విషయం, అనుమతిస్తే గొడవే వచ్చేది కాదన్నారు. హైదరాబాద్‌లో నాకు ఇల్లు ఉంది, అక్కడ ఉండటం సాధారణ మన్నారు. సభ పెట్టుకోవడం అనేది నా హక్కు, దాన్ని కాదనకూడదని హితవు పలికారు. రాష్ట్ర విభజనకు నేను ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు. ప్రాంతీయ విద్వేషాలు రగల్చడం రాహుల్‌గాంధీకి మంచిది కాద న్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడాలన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ఏం నేర్చుకున్నారన్నారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారు ప్రజలకు ఏం సందేశం ఇస్తారని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ, తమిళనాడులో ప్రాంతీయ భావం ఉందన్నారు. ఏపీ ప్రజల్లో ఉన్న ఉప ప్రాంతీ యవాదం సరికాదన్నారు. వైఎస్సార్సీపీకి భయపడితే ఇంతమంది రాజకీయాల్లోకి ఎందుకు వస్తారన్నారు. ఇప్పుడు వారికి 3 జిల్లాలతో కలిసిన రాజధాని కావాలంటే సాధ్యమేనా అంటూ పవన్ ఎద్దేవా చేశారు. అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నాక ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాజధానిపై వైఎస్సార్సీపీ నేతల వ్యాఖ్యలు సరికాదన్నారు.

# ముంచుకొస్తున్న సూపర్ ఎల్ నినో ముప్పు - యూఎన్ వార్నింగ్

**మొదటిపేజీ తరువాయి -** గ్లోబల్ వార్మింగ్ కారణంగా వేడెక్కిన భూమండలంపై, ఈ ఎల్ నినో ప్రభావం మరింత వినాశకరంగా ఉండనుందని వాతావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దశాబ్దాల కాలంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఈసారి సూపర్ ఎల్ నినో ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. దీని వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం పడనుంది ప్రపంచ వ్యాప్తంగా ఎలాంటి విపత్కర మార్పులు జరగనున్నాయో ఈ కథనంలో చూద్దాం. ఈ ఏడాది మిగిలిన కాలంలో ఎల్ నినో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ స్పష్టం చేసింది. దీని ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన వాతావరణ మార్పులు సంభవిస్తాయని పేర్కొంది. సాధారణంగా పసిఫిక్ మహాసముద్రంలో వేడిగాలుల కారణంగా ఉపరితల నీటి ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్నే ఎల్ నినో అంటారు. శాస్త్రవేత్తల తాజా అంచనాల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రం అడుగుభాగంలో నీటి ఉష్ణోగ్రతలు ఏకంగా 6 డిగ్రీల సెల్సియస్ మేర పెరిగాయి. ఆ మహాసముద్రంలో భారీ ఉష్ణ తరంగాలు తూర్పు వైపుగా వేగంగా కదులుతున్నాయి. రానున్న రోజుల్లో అతిపెద్ద వాతావరణ ముప్పును ఎదుర్కోబోతున్నామని కచ్చితంగా చెప్పగలమని, ఇది బహుశా రికార్డు స్థాయి ఎల్ నినో కావచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పులతో ఇప్పటికే మండిపోతున్న ప్రపంచంపై, ఈ ఎల్ నినో ఆజ్యం పోస్తుందని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ హెచ్చరించారు. దీని ప్రభావాలు సరిహద్దులు దాటి మరీ వేగంగా వ్యాపిస్తాయని ఆయన స్పష్టం చేశారు. సాధారణంగా తీవ్రమైన ఎల్ నినో ఏర్పడినప్పుడు, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో భిన్నమైన పరిస్థితులు తలెత్తుతాయి. దక్షిణ అమెరికా, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియాలోని చాలా ప్రాంతాల్లో తీవ్రమైన కరువు, కార్చిచ్చులు వస్తాయి. అదే సమయంలో అమెరికాలోని దక్షిణ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసి వరదలు ముంచెత్తుతాయి. ముఖ్యంగా భారత్ విషయానికొస్తే, ఎల్ నినో కారణంగా రుతుపవనాలు తీవ్రంగా బలహీనపడతాయి. దీనివల్ల వర్షపాతం తగ్గిపోతుంది. ఈ పరిణామాల వల్ల ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగం కుదేలై పంట దిగుబడులు తగ్గిపోతాయి. ఆహార ధరలు ఆకాశాన్ని తాకుతాయి. సప్లై చైన్ దెబ్బతిని, ఆర్థిక వ్యవస్థలకు లక్షల కోట్ల నష్టం వాటిల్లుతుందని నిపుణులు చెబుతున్నారు. మనిషి సృష్టిస్తున్న వాతావరణ మార్పులకు, ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడే ఈ ఎల్ నినో కలిస్తే ఎలాంటి విపత్తులు వస్తాయోనని శాస్త్రవేత్తలు భయపడుతున్నారు. ఈ ఎల్ నినో దెబ్బకి వచ్చే 2027 సంవత్సరం చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితమే, భూమిపై అత్యంత శక్తిమంతమైన ఎల్‌నినో ఈ ఏడాదిలో ఏర్పడవచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇది జూన్ నుంచి ప్రారంభం కావొచ్చని అంచనా వేశారు. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు మారిపోతాయని, ఉష్ణోగ్రతలు భారీగా పెరగొచ్చని, రుతుపవనాలు అసాధారణంగా ఉండొచ్చని భావించారు. మరోవైపు, మే నెలలో ఎల్‌నినో ఏర్పడుతుందని, ఆగస్టు నాటికి బలపడుతుందని యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్ (ఈసీఎండబ్ల్యూఎఫ్) అంచనా వేసింది. ఆగస్టులో సూపర్ ఎల్‌నినో ఏర్పడే అవకాశం 22 శాతం ఉందని, స్ట్రాంగ్ ఎల్‌నినో ఏర్పడటానికి 80శాతం, ఒక మోస్తరు ఎల్‌నినో ఏర్పడేందుకు 98శాతం అవకాశాలున్నాయని అభిప్రాయపడింది.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం

**మొదటిపేజీ తరువాయి -** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అజారుద్దీన్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు డీకే వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. ఆ తర్వాత తాజా మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను డీకే సత్కరించారు. అనంతరం తన తాతయ్య గంగాధరయ్య చిత్రపటానికి నివాళులర్పించి ఆయన్ను స్మరించుకుంటూ కర్ణాటక రాష్ట్రానికి 34వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ సమయంలో డీకే చేతిలో రాజ్యాంగం బుక్ అందర్నీ ఆకర్షించింది. చేతిలో రాజ్యాంగం బుక్‌ను పట్టుకుని అయన ప్రమాణం చేశారు. కాగా, డీకే కేబినెట్‌లో మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటు దక్కింది. వీళ్లతోపాటుగా కె.హెచ్.మునియప్ప, కె.జె.జార్జ్, ఎం.బి.పాటిల్, రామలింగారెడ్డి, సతీశ్ జర్కిహోళి, కృష్ణబైరెగౌడ, యు.టి.ఖాదిర్, ఈశ్వర్ ఖండ్రే, బైరతి సురేశ్, శరణ్ ప్రకాశ్ పాటిల్‌తో గవర్నర్ థావర్‌చంద్ ప్రమాణం చేయించారు. దీంతో కర్ణాటకలో డీకే శివకుమార్ నేతృత్వంలో నయా సర్కార్ కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా కొత్తగా బాధ్యతలు తీసుకున్న డీకే శివకుమార్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ డీకే శివకుమార్‌కు అభినందనలు. ప్రజల సంక్షేమం కోసం కేంద్రం కర్ణాటక ప్రభుత్వంతో కలిసి



పనిచేస్తుంది' అని మోదీ పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుండగా, ఎం.బి. పాటిల్ బసవన్న సిద్ధేశ్వర మహాస్వామి పేర్ల మీద ప్రమాణం చేశారు. దీంతో కార్యదర్శి శాలిని రజనీశ్ జోక్యం చేసుకుని, పత్రంలో ఉన్న పదాలను మాత్రమే చదవాలని సూచించారు. ప్రమాణ పత్రంలో ఉన్నవి తప్ప మరే ఇతర విషయాలను చదవకూడదని గవర్నర్ ఆదేశించారు. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో ఆయన సొంత నియోజకవర్గం రామనగరలో అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. నగరంలోని ఐజూరు సర్కిల్, చన్నపట్న వద్ద బస్ స్టాండ్ వద్ద వందలాది కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు.

# కేసీఆర్ పోరాటం లేకపోతే తెలంగాణ సాకారం అయ్యేది కాదు

**మొదటిపేజీ తరువాయి -** ఉద్యమాలను కర్కశంగా అణచివేసింది హస్తం పార్టీనేనని ధ్వజమెత్తారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వమే తెలంగాణ ఇచ్చినప్పటికీ ఇవ్వక తప్పని పరిస్థితి సృష్టించిన నాయకుడు కేసీఆరేనని స్పష్టం చేశారు. తమకు కూడా కేసీఆర్ లాంటి పాలకుడు కావాలని పొరుగు రాష్ట్రాలవారు అనుకునేలా పదేళ్ల పాలన కొనసాగించామన్నారు. దశాబ్దకాలంలో సుసంపన్నమైన తెలంగాణను ఆవిష్కరించామన్న కేటీఆర్, రాష్ట్రాన్ని పరిపాలించే నాయకత్వ పటిమ మీకుందా అని ఆనాడు కేసీఆర్‌పై కొందరు మాటల దాడి చేశారన్నారు. దేశానికి అన్నంపెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ఎన్నికల అజెండాలో లేకున్నా తాము రైతుకు పెట్టుబడి సాయం కోసం రైతుబంధు పథకం తెచ్చినట్లు గుర్తుచేశారు. తలసరి ఆదాయంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపామన్న ఆయన, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత పెట్టుబడుల సాధనలో బెంగళూరును అధిగమించినట్లు చెప్పారు. "మేం తెలంగాణలో బాధ్యత తీసుకున్ననాడు అపోహలు ఉండేవి. కొత్త పరిశ్రమలు ఏమోగానీ ఉన్న పరిశ్రమలు పోతయోమో అని అనేవారు. ఐటీ జాబ్స్ 3 లక్షలు ఉండేవి. మా హయాంలో పది లక్షలకు తీసుకుని పోయాం. అత్యంత వేగంగా అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించాం. బెంగళూరును మూడు సార్లు తలదన్నాం. ఇది భారతదేశంలో ఎవరు సాధించలేదు. పెద్ద పెద్ద మల్టీనేషనల్ కంపెనీలకు చిరునామాగా హైదరబాద్‌ను చేశాం. గూగుల్, మెటా, అమెజాన్, యాపిల్, ఊబర్ ఇలాంటివెన్నో తీసుకొచ్చామన్న కేటీఆర్. ప్రతి వ్యక్తి తాను పుట్టినగడ్డ చరిత్ర తెలుసుకోవాలని కేటీఆర్ తెలిపారు. పరిపాలనలో దేశానికే, తెలంగాణ కొన్ని పాఠాలు నేర్పిందని, తాము తీసుకొచ్చిన పథకాలను కేంద్రం, మరికొన్ని రాష్ట్రాలు కాపీ కొట్టాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే ఏదైనా రాష్ట్రం ఇంకా ఎక్కువ సాధించిందని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని సవాల్ విసిరారు. గతంలో ఆంధ్ర, తెలంగాణను కలిపేసిన తర్వాత కొన్నాళ్లకే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైందన్నారు. 1969 ఉద్యమంలో 379 మంది ప్రాణాలను కాంగ్రెస్ బలిగొన్నదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాలను కాంగ్రెస్ కర్కశంగా అణిచివేసిందని ఆరోపించారు. మలిదశ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలను బలికొందని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు తీరుస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నవి కాకి లెక్కలని కేటీఆర్ విమర్శించారు. ఏడాది కాలంలో రూ.29 వేల కోట్లు మాత్రమే అప్పులు తీర్చారని, నెలకు రూ.6 వేల కోట్లు అప్పు తీరుస్తున్నామనేది అబద్ధమన్నారు. నెలకు రూ.2వేల కోట్లే చెల్లిస్తున్నారని తెలిపారు. తాము పదేళ్లలో రూ.2.80 లక్షల కోట్లు మాత్రమే అప్పులు చేసినట్లు వెల్లడించారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్లు నిర్మించినట్లు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కారు రెండున్నరేళ్లలోనే రూ.4.50 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఆ డబ్బంతా ఎక్కడికి పోయిందని కేటీఆర్ ప్రశ్నించారు. భూముల వేలం ద్వారా వేల కోట్లు వస్తున్నాయన్న ఆయన ఆ నగదును ఏం చేస్తున్నారు అని అడిగారు. తెలంగాణకు మళ్లీ ముప్పు పొంచి ఉందని, మోటార్లకు మీటర్లు పెడితేనే నిధులు ఇస్తామని మోదీ అన్నారని ఆరోపించారు. నిధులు రాకపోయినా సరే రైతుల మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని తాము అధికారంలో ఉన్నప్పుడు చెప్పామని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి మాత్రం మోదీ చెప్పినట్లు నడుచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌డీఎస్‌ఎస్ పథకంలో చేరి రైతుల మోటార్లకు మీటర్లు పెడుతున్నారన్నారు. తెలంగాణలో అవసరం లేకపోయినా రైతు డిస్కమ్ ఏర్పాటు చేశారని ఆక్షేపించారు. అసలు ఫ్యూచర్ సిటీ అనడమే తప్పు అని, అది ఫ్యూచర్ సిటీ కాదు ఫార్మా పరిశ్రమల కోసం సేకరించిన భూమి అని కేటీఆర్ గుర్తుచేశారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు దేనికి సేకరించారో దానికే వినియోగించాలని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి జర్నలిస్టులకు భూమి ఇవ్వాలంటే బద్వేల్‌లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై చిత్తశుద్ధి ఉంటే మంచిరేవుల, పేట్‌బషీరాబాద్‌లో ఇవ్వాలని అన్నారు.

# మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



(డోన్ ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్) : విజయవాడ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,నివారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన పాణ్యం ఎమ్మెల్యే మరియు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితమ్మ, నందికొట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

# ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు రూ:200/-కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి






(డోన్ ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్) : విజయవాడ, రామవరపుపాడులోని ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,వారి ఛాంబర్ నందు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్(ఏపీ ఎస్ ఎస్ బీసీఎల్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ యొక్క వివిధ సబ్సిడీ పథకాల క్రింద (ఆర్ ఎస్ కె) ద్వారా ఆంధ్రప్రదేశ్ రైతుల విత్తన అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది.ప్రతి సంవత్సరం ఏపీ ఎస్ ఎస్ డిసిఎల్ సుమారు 7 నుండి 8 లక్షల క్వింటాళ్ల వివిధ పంటల విత్తనాలను పంపిణీ చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,అన్నారు. అయితే రైతులు మరియు సరఫరాదారులకు బకాయి ఉన్న విత్తన సరఫరా బకాయిలను చెల్లించడానికి, అలాగే ఖరీఫ్,2026 విత్తన పంపిణీని ప్రారంభించి, సరఫరా చేయడానికి, ప్రభుత్వం నుండి సబ్సీడీ రూ:240 కోట్ల బడ్జెట్ కేటాయింపులో భాగంగా సబ్సిడీ నిమిత్తం రూ:200కోట్లు విడుదల చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడుకి ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,అన్నారు అన్నారు.ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 2026-27 సంవత్సరానికి సబ్సిడీ సీడ్ ప్లాన్ మరియు ఖరీఫ్,2026 వరి,వేరుశనగ,పప్పుధాన్యాలు,నువ్వులు,చిరుధాన్యాలు మొదలగునవి విత్తన పంపిణీ,రైతులకు సరాఫరా చేయుటకు సిద్దంగా ఉందని అన్నారు.అదేవిధంగా విజయవాడ వెలగపూడి లోని ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ లో కేడీసీసీబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.

# ఆకలి ముడి విప్పుతోంది కాలంతో పాట



కారు చీకటిలో కాంతి రేఖలారహదారి హృదయం మీద రేపటి ఆకలికి ప్రతినిధిగా విభ్యాంగుడు పాటతో ఆకలి ముడి విప్పుతున్నాడు పాటలో మెరుపుల్ని విరిజిమ్ముతున్నాడుగాయపడ్డ మనసుతో కొత్త పల్లవి తో పొట్ట కోసం పాటే ఆయుధమై విధి వంచించినా వీరలా మారి ఆకలిరాగాలు వినిపిస్తున్నాడు వెన్నెల విరబూసిన చీకట్లో కాళ్లు సహకరించకపోయినా కంఠం పాట అలల తో జల హృదయాలను తాకుతుంది మృదువుగా పాట రహదారి లో ఇంటికి వెళ్లేవారని ఆపేస్తోంది జీవితాన్ని గెలవాలనే తపనతో ఆత్మవిశ్వాసంతో ఆకలిని జయించాలనుకుంటున్నాడు దివ్యాంగుడైన సంకల్పం అతని శక్తి పాట అతని ప్రాణం శ్రమరూపాలు మారినా అన్నీ పొట్ల కోసమే కదా పాటను దోసిటపట్టి జనం కోసం ఎదురుచూస్తున్నప్పుడు చిల్లర డబ్బులు కోసం రోడ్డు పక్కన వేసిన కాలం తెల్లటి గుడ్డ నిరీక్షిస్తుంది మౌనంగా వినిపించే స్వరం అతని జీవనతెర వెనుక ఆకలి పోరాటం కన్నీళ్లను గుండెలో దాచుకుని జీవన సముద్రంలో కలలను అలలుగా పాడుతున్న కొత్త దృశ్యం తెరవెనక కాలం ఆకలితో అతన్ని తోలుబొమ్మలాట ఆడిస్తోంది పాట ప్రసాద్ యాదవ్ దూరం చేసిన చిల్లర డబ్బులతో కొత్త ఆశ మళ్లీ పొద్దు పొడిచింది నడక కవి, అక్షర ప్రవీణ నల్లా నరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

# వ్యవసాయంపై ఎల్ ని నో ప్రభావం ఉండవచ్చు !



కోడుమూరు జూన్ 3 యువతరం న్యూస్ : దేశంలో మరో రెండు రోజుల్లో కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాక వచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే సమయంలో ప్రస్తుత వర్షాకాల సీజన్లో దీర్ఘకాల సగటుతో పోలిస్తే దేశంలో 90% వర్షమే కురిసే అవకాశం ఉండొచ్చని శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తున్నారు. కాబట్టి ఎల్ ని నో ప్రభావం వ్యవసాయ రంగంపై ఉండవచ్చని వ్యవసాయం నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులు తక్కువ వర్షాధార పంటలను వేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. సజ్జలు , కొర్రలు , కందులు , పత్తి, ఆముదాలు, వేరుశనగ వంటి తక్కువ వర్షంతో పండే పంటలను పొలాలలో వేసుకోవాలని మరియు అంతర పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఎక్కువ వర్షం మరియు నీరు అవసరమైన పంటలను వేసుకోవద్దని రైతులకు అధికారులు తెలుపుతున్నారు. బోర్లు ఉన్న పొలాలలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సేద్యం చేయాలని సూచిస్తున్నారు. నీటి సౌకర్యం ఉన్న పొలాలలో ఒక క్రమ పద్ధతిలో నీటిని వినియోగిస్తూ వ్యవసాయ పనులు చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

# రోగులకు స్వాంతన, సంరక్షణ అందించడమే పాలియేటివ్ కేర్ లక్ష్యం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కామేశ్వర ప్రసాద్

**కర్నూలు వైద్య కళాశాల.**




కర్నూలు ప్రతినిధి జూన్ 03 యువతరం న్యూస్ : కర్నూలు సర్వజన వైద్యశాల మరియు రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ల ఆధ్వర్యంలో పాలియేటివ్ కేర్ శిక్షణ కార్యక్రమం రోగులకు స్వాంతన, సంరక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అందించడమే పాలియేటివ్ కేర్ యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కామేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నాడు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ యందు జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "పాలియేటివ్ కేర్ సెన్సిటైజేషన్ మరియు శిక్షణ కార్యక్రమ" ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రాణాంతక మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నొప్పి నివారణతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించడంలో పాలియేటివ్ కేర్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలియేటివ్ కేర్ సేవలను జిల్లా స్థాయికి విస్తరించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. సి.ఎస్.కె. ప్రకాష్ మాట్లాడుతూ, కర్నూలులోని రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాన్సర్ నొప్పి మరియు పాలియేటివ్ కేర్ యూనిట్‌ను 2019 మే 19న జిజిహెచ్ లో ప్రారంభించబడి తదుపరి అదే ఆవరణం లో ఉన్న స్టేట్ కాన్సర్ ఇన్సిట్యూట్ లోనికి మార్చడం జరిగింది అని తెలిపారు. ఈ కేంద్రం కర్నూలు మెడికల్ కళాశాల తొలి బ్యాచ్ విద్యార్థిని డా. సుశీల రెడ్డి సహకారంతో, కెనడాలోని వాంకోవర్‌కు చెందిన ట్రూ వరల్డ్ క్యాన్సర్ కలాబరేషన్ కేర్ యూనిట్ (టిడబ్ల్యూసిసి) మరియు పెయిన్ అండ్ పాలియేటివ్ కేర్ సొసైటీ, హైదరాబాద్ మద్దతుతో అభివృద్ధి చెందిందన్నారు. పాలియేటివ్ కేర్ యూనిట్ ప్రస్తుతం నిరుపేద మరియు టెర్మినల్ క్యాన్సర్ రోగులకు నొప్పి నివారణ, లక్షణాల నియంత్రణ, మానసిక మద్దతు వంటి సేవలను అందిస్తోందని తెలిపారు. ఈ కేంద్రానికి నార్కోటిక్ మందుల వినియోగానికి అవసరమైన లైసెన్స్ ఉండటంతో తీవ్ర నొప్పితో బాధపడుతున్న రోగులకు సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పాలియేటివ్ కేర్ యూనిట్‌కు యూరోపియన్ సొసైటీ ఫర్ మెడికల్ ఆంకాలజీ (ఎస్ఎస్ఎంఓ) గుర్తింపు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇప్పటివరకు సుమారు 3,500 నుండి 4,000 మంది రోగులకు పాలియేటివ్ కేర్ సేవలు అందించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను నోడల్ కేంద్రంగా గుర్తించి, ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం, ప్రభుత్వ వైద్య కళాశాల నంద్యాల, జిల్లా ఆసుపత్రి హిందూపురంలకు చెందిన వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి కేంద్రంలో పాలియేటివ్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జూన్ 2 నుండి 6 వరకు జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొంటుండగా, పాలియేటివ్ కేర్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. శ్రీరాములు, అదనపు డీఎంహెచ్‌ఓ డా. భాస్కర్, అనస్థీషియా విభాగాధిపతి డా. సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ రెవెన్యూ కి సంబంధించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టండి

**మార్కెట్‌లో వినియోగదారులు మోసపోకుండా తూకాలు, కొలతలపై నిరంతర నిఘా ఉంచాలి.**

**ఆర్టీసీ బస్టాండ్ లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టండి.**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**






కర్నూలు ప్రతినిధి జూన్ 03 యువతరం న్యూస్ : రవాణా శాఖ రెవెన్యూ కి సంబంధించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి డిటిసి ని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో వివిధ అంశాల పై ఆర్టీసీ, డిటిసి, లీగల్ మెట్రోలాజి, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రవాణా శాఖ ఆదాయ వనరులు, లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం నిర్దేశించిన రెవెన్యూ లక్ష్యాలను శాఖ సమర్థవంతంగా అమలు చేసి గణనీయమైన వసూళ్లు సాధించిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిటిసి ని ఆదేశించారు.. జిల్లాలో ఆర్టీసీ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్ లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌లో వినియోగదారులు మోసపోకుండా తూకాలు, కొలతలపై నిరంతర నిఘా ఉంచాలని, అదే విధంగా నిత్యావసర వస్తువులు, పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీగల్ మెట్రోలాజి వారిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే కల్తీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హోటళ్లు, స్వీట్ షాపులు, పచ్చలు, వీధి వ్యాపార కేంద్రాలలో ఆహార నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని, నిల్వ ఉంచిన రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలను విక్రయిస్తే సీజ్ చేయాలని కలెక్టర్ ఫుడ్ సేఫ్టీ అధికారిని ఆదేశించారు. సమావేశంలో డిటిసి శాంతకుమారి, సిపిఓ భారతి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్, లీగల్ మెట్రాలజీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలి

**ప్రకృతి వైపరీత్యాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**





కర్నూలు ప్రతినిధి జూన్ 03 యువతరం న్యూస్ : ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం, విపత్తు నిర్వహణ చర్యలపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన క్రైసిస్ మేనేజ్మెంట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై అవగాహన కల్పించాలని, నీటి వినియోగాన్ని తగ్గించే సాగు విధానాలను ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా మిల్లెట్స్, పండ్ల తోటల సాగును విస్తరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతుల అమలులో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు పశువులకు అవసరమైన మేత నిల్వలను పెంపొందించడంతో పాటు పశుగ్రాస ఉత్పత్తిని ప్రోత్సహించాలని సూచించారు. నీటి కొరత పరిస్థితుల్లో పశుసంపదకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో తగినంత తాగునీటి సదుపాయం కల్పించాలని, గర్భిణీలు, బాలింతలకు హీట్‌వేవ్ ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందించే పోషకాహార కిట్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పైపులైన్లు, తాగునీటి పంపిణీ వ్యవస్థలలో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులను వెంటనే పూర్తి చేసి వ్యవసాయ అవసరాలకు నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు జిల్లాలోని 246 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు మరియు ఇతర నీటి వనరుల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలు, కాలువలలో అవసరమైన మరమ్మతులు చేపట్టి వర్షపు నీటిని గరిష్టంగా నిల్వ చేసుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ అధికారులు రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు ఎటువంటి అంతరాయం లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారోగ్య, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి విపత్తు పరిస్థితులు ఎదురైనా నష్టాలను తగ్గించే దిశగా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, సిపివో భారతి, జిల్లా పరిషత్ సీఈవో వెంకట రమణ రెడ్డి, డ్వామ ఏపిడి మాధవి, పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ (ఇన్చార్జి) వసంత లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల వద్ద వృద్ధ దంపతులతో సరదా పెళ్లి

**ఉపాధి హామీ పనుల వద్ద వృద్ధ దంపతులతో వినూత్నంగా సరదా పెళ్లి**



నాగర్ కర్నూల్ ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పాయపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనుల వద్ద కూలీలు వినూత్నంగా నిర్వహించిన సరదా పెళ్లి అందరినీ ఆకట్టుకుంది. పనులకు హాజరైన వృద్ధ దంపతులను తోటి కూలీలు పెళ్లికొడుకు, పెళ్లికూతురులా అలంకరించి సంప్రదాయ పెళ్లి తంతును సరదాగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొని సందడి చేశారు. కేరింతలు, హర్షధ్వానాల మధ్య జరిగిన ఈ వినూత్న కార్యక్రమం అక్కడి వారిలో ఉత్సాహాన్ని నింపింది. వృద్ధ దంపతులు కూడా కూలీల సరదాను ఆస్వాదిస్తూ కార్యక్రమంలో పాల్గొనడంతో నవ్వులు విరిశాయి. కష్టపడి పనిచేసే కూలీలు తమ పనుల మధ్య కాసేపు వినోదాన్ని పంచుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వృద్ధ దంపతులపై అభిమానంతో, సరదాగా నిర్వహించిన ఈ పెళ్లి తంతును పలువురు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. దీంతో ఈ వీడియోలు విస్తృతంగా వైరల్ అవుతూ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల వద్ద ఇలాంటి వినూత్న కార్యక్రమాలు అరుదుగా జరుగుతుండటంతో కూలీలు సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ మెట్ బాలస్వామి, వార్డు సభ్యుడు యాదగిరి సలేశ్వరం తదితరులు ఉన్నారు.

Yuvatharam News
యువతరం న్యూస్
The Voice of youth

గురువారం 04-06-2026

# శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించిన అనగాని శివప్రసాద్







రేపల్లె, జూన్ 03, యువతరం న్యూస్: రేపల్లె పట్టణ పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం మంత్రి అనగాని సత్యప్రసాద్ సీజీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేయించిన రూ.40 లక్షల అభివృద్ధి పనులను బుధవారం మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా పర్యవేక్షించిన ఆయన, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే పనుల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సలహాలు, సూచనలు అందించారు. భూమి పూజ నిర్వహించిన నాటి నుంచి 90 రోజుల వ్యవధిలోపు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల నాటికి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తికావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకోవడం భక్తులకు మరింత సౌకర్యాలను కల్పిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# కార్మికుల వెల్ఫేర్ ఫండ్ పేరుతో కోతలు ఆ సొమ్ము ఎక్కడ ఖర్చవుతోంది...?



రాజుల సొమ్ము రతనాల పాలు కార్మికుల సొమ్ము అధికారుల ప్రచారానికే నా...?లి

ఆవిర్భావ వేడుకల్లో ఖాళీ కుర్చులే దర్శనం

కార్మికుల ఆనందాలు ఎక్కడ...?

గత మూడేళ్లుగా ఒకే కమెడియన్ కు ప్రాధాన్యం ఎందుకు...?

మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ తీవ్ర విమర్శలు...





భద్రాద్రి ప్రతినిధి జూన్ : 03 యువతరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్మికుల వెల్ఫేర్ ఫండ్ పేరుతో కోత విధించిన రూ.3.20 లక్షల సొమ్మును కేవలం ప్రచార ఆర్భాటాలకే వినియోగిస్తున్నారని ఆమె ఆరోపించారు. బుధవారం విలేకరులతో మాట్లాడిన దుర్గ, పత్రికల్లో భారీ ప్రకటనలు ఇచ్చి వేడుకలు ఘనంగా జరిపినట్లు చూపించారే తప్ప కార్మికుల భాగస్వామ్యం ఎక్కడా కనిపించలేదన్నారు. "రాజుల సొమ్ము రత్నాల పాలు.. కార్మికుల సొమ్ము అధికారుల ప్రచారానికేనా?" అని ఆమె ప్రశ్నించారు.

**ప్రధాన ఆరోపణలు:**

ఫోటోలకే పరిమితం: సింగరేణిలోని ఇతర ఏరియాల్లో తెలంగాణ జ్వాల వెలిగించి రన్ కార్యక్రమాలు నిర్వహిస్తే, మణుగూరులో మాత్రం అలాంటివి జరగకుండానే ఫోటోలు తీసి ప్రచారానికి వాడుకున్నారని ఆరోపించారు. ఖాళీ కుర్చీల ప్రదర్శన: కార్యక్రమ ప్రాంగణంలో ఖాళీ కుర్చీలే ఎక్కువగా కనిపించాయని, కార్మికుల ఆనందాలు ఎక్కడా కనిపించలేదని తెలిపారు.ఒకే కమెడియన్‌కు ప్రాధాన్యం: భద్రాద్రి స్టేడియంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు గత మూడేళ్లుగా ఒకే జబర్దస్త్ కమెడియన్/యాంకర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల కొత్తదనం లేకుండా పోయిందన్నారు. "ఆవిర్భావ వేడుకలు అధికారుల వ్యక్తిగత అభిరుచుల కోసమా, కార్మికుల ఆనందాల కోసమా?" అని నిలదీశారు.పాత్రికేయులకు అవమానం: కవరేజ్‌కు వచ్చిన పాత్రికేయులకు సరైన గ్యాలరీ, సౌకర్యాలు కల్పించకుండా అవమానకరంగా వ్యవహరించారని మండిపడ్డారు.

**నిధుల వినియోగంపై అనుమానాలు:**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన రూ.3.20 లక్షలతో పాటు కార్మికుల జీతాల నుంచి వెల్ఫేర్ ఫండ్ పేరుతో లక్షల రూపాయలు కోత విధిస్తున్నారని, ఆ నిధులు నిజంగా కార్మికుల సంక్షేమానికే వినియోగిస్తున్నారా లేక కార్యక్రమాల పేరుతో వృథా చేస్తున్నారా అని దుర్గ ప్రశ్నించారు. "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రజల పండుగ. దానిని కొందరి ప్రచార వేదికగా మార్చడం సరికాదు. కార్మికుల సొమ్ముతో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ఖర్చుల వివరాలను బహిరంగంగా ప్రకటించాలి" అని ఆమె డిమాండ్ చేశారు.

**ఉన్నతాధికారుల దృష్టికి:**

మణుగూరులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై త్వరలోనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీ, డైరెక్టర్ పా, పర్సనల్ వెల్ఫేర్ జీఎం దృష్టికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని పాల్వంచ దుర్గ స్పష్టం చేశారు. ప్రజా సంస్థల్లో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం ఉండాలని ఆమె అన్నారు.

# కన్నకొడుకు చివరి చూపు కోసం తండ్రికి పరోల్ మానవత్వం చాటుకున్న అనకాపల్లి జిల్లా పోలీసులు



ఎస్పీ తుహిన్ సిన్హా చొరవతో నిందితుడికి ఒకరోజు తాత్కాలిక విడుదల

కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కృతజ్ఞతలు



అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ నేమాలహరి జూన్ 3 యువతరం న్యూస్: వి మాడుగుల చట్టాన్ని కఠినంగా అమలు చేయడంలోనే కాకుండా, మానవత్వాన్ని కాపాడడంలోనూ అనకాపల్లి జిల్లా పోలీసులు మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. (పిట్ ఎన్‌డిపిఎస్) చట్టం కింద విశాఖపట్నం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న నిందితుడు పెచ్చేటి రాజు (అలియాస్ మహాలక్ష్మినాయుడు)కు తన కుమారుని అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఒకరోజు తాత్కాలిక విడుదల (పరోల్) కల్పించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం చూపిన మానవతా దృక్పథం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం జంపెన గ్రామానికి చెందిన పెచ్చేటి రాజు గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడిగా ఉండి, జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈ ఏడాది జనవరి 12న పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం కింద అరెస్టై విశాఖపట్నం సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. ఇదిలా ఉండగా, గత మే 31న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రాజు పెద్ద కుమారుడు పెచ్చేటి సాయి కిరణ్ (17) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇప్పటికే మూడేళ్ల క్రితం చిన్న కుమారుడు జితేంద్ర అనారోగ్యంతో మృతి చెందగా, ఇప్పుడు పెద్ద కుమారుడు కూడా దూరమవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భర్త జైలులో ఉండగా ఇద్దరు కుమారులను కోల్పోయిన రాజు భార్య లక్ష్మి దుఃఖసాగరంలో మునిగిపోయింది. ఈ విషాద సమయంలో అయినా తండ్రిని చివరి చూపు కోసం తీసుకురావాలని కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు వి.మాడుగుల ఎస్ఐ నారాయణరావు గారిని, కె.కోటపాడు సిఐ కృష్ణ గారిని ఆశ్రయించారు. వారు వెంటనే ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారికి, అదనపు ఎస్పీ శ్రీ ఎల్. మోహనరావు గారికి నివేదించారు. కుటుంబ పరిస్థితిని, విషాద తీవ్రతను గమనించిన ఎస్పీ గారు హుటాహుటిన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదిక పంపించగా, ఆయన ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 2న అత్యవసరంగా జీవో జారీ చేస్తూ పెచ్చేటి రాజుకు ఒకరోజు తాత్కాలిక విడుదలకు అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోలీస్ భద్రత నడుమ పెచ్చేటి రాజు జూన్ 3న జంపెన గ్రామానికి చేరుకుని తన కుమారుడు సాయి కిరణ్ అంత్యక్రియల్లో పాల్గొని అంతిమ సంస్కారాలు నిర్వహించాడు. ఈ కష్టసమయంలో మానవత్వంతో స్పందించి, కన్నకొడుకును ఆఖరిసారి చూసుకునే అవకాశం కల్పించిన అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారికి, అదనపు ఎస్పీ శ్రీ ఎల్. మోహనరావు గారికి, కె.కోటపాడు సిఐ గారికి, వి.మాడుగుల ఎస్ఐ గారికి మరియు పోలీస్ సిబ్బందికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "పోలీస్ శాఖ కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదు, అవసర సమయంలో మానవత్వంతో అండగా నిలబడగలదని జిల్లా పోలీసులు నిరూపించారు" అంటూ గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు.

# ప్రపంచ వేదికపై ప్రకృతి వ్యవసాయ ఘనత

డి పి ఎం శ్రీనివాసులు

"ఫుడ్ ప్లానెట్ ప్రైజ్--2026" కైవసం

ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ (APCNF) కార్యక్రమానికి ప్రపంచ స్థాయి గుర్తింపు




ప్యాపిలి జూన్ 3(యువతరం న్యూస్ ) : పర్యావరణ పరిరక్షణ మరియు ఆహార వ్యవస్థల పరివర్తన లక్ష్యంగా స్వీడన్‌కు చెందిన 'కర్ట్ బర్గ్‌ఫోర్స్ ఫౌండేషన్' (జబటీ దీవతీస్రటశీతీం ఖీశీబఅఖ్‌అశీఅ) అందజేసే ప్రతిష్టాత్మక "ఫుడ్ ప్లానెట్ ప్రైజ్--2026" అవార్డు ఈ ఏడాది ఘూాజచీఖీ కి లభించడం పట్ల ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డీపీఎం) శ్రీనివాసులు ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేసారు. ఈ పురస్కారం రాష్ట్రానికి, దేశానికి దక్కిన గొప్ప గౌరవమన్నారు. ఏపీ సీ ఎన్ ఎఫ్ సాధించిన ఈ అరుదైన మైలురాయికి గాను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రాజశేఖర్ , రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు శ్రీ టి. విజయకుమార్ , ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ బి. రామారావు గార్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనతలో భాగస్వాములైన జిల్లాలోని మహిళలకు, ప్రకృతి వ్యవసాయ రైతులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ ప్రయాణానికి రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు. అయితే, ఈ ప్రపంచ స్థాయి విజయానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఐ సి ఆర్ పి లు, ఎఫ్ ఎం టీ లు,రాత్రింబవళ్లు శ్రమిస్తున్న జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ రైతన్నలు, మహిళా స్వయం సహాయక సంఘాల సోదరీమణులే అసలైన శిల్పులని పేర్కొన్నారు.

# ఆలయ భూముల వేలంలో పెరిగిన ఆదాయం



బండి ఆత్మకూరు జూన్ 3 యువతరం న్యూస్:- మండల పరిధిలోని పెద్ద దేవలాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకట వరదరాజ స్వామి దేవస్థానం, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ లింగమయ్య స్వామి దేవస్థానాలకు చెందిన 40.36 ఎకరాల భూములకు బుధవారం నిర్వహించిన బహిరంగ వేలంపాట ద్వారా రూ.12,94,500 ఆదాయం సమకూరినట్లు దేవాదాయ శాఖ ఈవో నాగప్రసాద్ తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి రూ.11 వేల మేర ఆదాయం పెరిగినట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా నారాయణపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానాలకు చెందిన 18.82 ఎకరాల భూములకు నిర్వహించిన బహిరంగ వేలంపాటలో రూ.6,57,600 ఆదాయం లభించినట్లు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది రూ.1.48 లక్షల మేర అదనపు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఈ బహిరంగ వేలంపాటలు పారదర్శకంగా నిర్వహించబడినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎస్. జయదేవదత్త, కే. వెంకటరమణ, నానుగొండ కృష్ణారెడ్డి, కురువ శివప్రసాద్, డిష్ రామలింగం, ఆయా గ్రామాల రైతులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# నేల స్వభావాన్ని బట్టి ఎరువులు వాడాలి



పాములపాడు జూన్ 03 యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలోని జూటూరు గ్రామం లో నేల స్వభావాన్ని బట్టి భూసార పరీక్షలను అనుగుణంగా రైతులు ఎరువులను వాడాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని జూటూరు గ్రామంలో రైతులకు యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులను నేల స్వభావాన్ని బట్టి సమతుల్యంగా వాడాలని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు అంతేకాక భూసారం తగ్గితే పంట దిగుబడి తగ్గుతుందని దీనిని రైతులు గమనించాలన్నారు అంతేకాక భూసార పరీక్షల అనుగుణంగా ఎరువులను వినియోగించాలన్నారు వ్యవసాయ శాఖ ఇచ్చే సూచనలు సలహాలను అన్నదాతలు పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# పిన్నాపురం మారెమ్మ తల్లి జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి



కర్నూలు ప్రతినిధి జూన్ 03 యువతరం న్యూస్ : పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ మారెమ్మ తల్లి జాతర మహోత్సవం కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తల ఆహ్వానం మేరకు పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కాటసాని రామభూపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ప్రజల ఆశీస్సులు, అమ్మవారి కృపతో పాణ్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ వెంకట కృష్ణ, సత్యాలు , కందికాయపల్లె రామచంద్రుడు , జి.వెంకటయ్య, ఓ.రమణ, లక్ష్మి నారాయణ , యం. నారాయణ, ఏ కృష్ణుడు , ఓ.సుబ్బయ్య , ఇ.పెద్ద సుబ్బడు మరియు నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు రామలక్ష్మణుడు, బాబు, పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బూత్ ఏజెంట్లు, బిఎల్ఏ ల సమావేశం





కర్నూల్ ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : కర్నూలు వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ ఇంచార్జ్ మరియు జిల్లా అధ్యక్షులు ఎస్ వి.మోహన్ రెడ్డి కార్యాలయంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలోని 07వ వార్డు నుంచి 12వ వార్డు వరకు బూత్ ఏజెంట్లు, బిఎల్ఏ ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, బూత్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలను ప్రజల మధ్యకు తీసుకెళ్లడం, రాబోయే రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని, ప్రతి బూత్‌లో పార్టీకి మరింత బలమైన పునాది ఏర్పడేలా నాయకులు మరియు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు.

యువతరం న్యూస్ The Voice of youth

గురువారం 04-06-2026

## నిద్రావస్థలో అధికారులు, ప్రజాప్రతినిధులు చెల్లపేట చెరువు దుస్థితిపై ఆందోళన



ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : ఒకప్పుడు స్థానిక ప్రజలకు నీటి వనరుగా నిలిచిన చెల్లపేట చెరువు నేడు దుర్భర పరిస్థితుల్లోకి చేరినా అధికారులు, ప్రజాప్రతినిధులు నిద్రావస్థలో ఉన్నారని పర్యావరణ పరిరక్షకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ కార్యదర్శి ఈ.ఏ.ఎస్. శర్మ, జల సంరక్షణ ఉద్యమకారుడు డాక్టర్ రాజేంద్ర సింగ్‌తో కలిసి గత ఐదేళ్లుగా చెరువు పరిరక్షణ కోసం కృషి చేస్తున్నప్పటికీ, పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఒడిశా నుంచి తిరుగు ప్రయాణంలో చెరువును పరిశీలించగా కాలుష్యం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించాయని తెలిపారు. చెరువు నాశనమవుతున్నా సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ముప్పుగా మారుతున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా పాలకులు, అధికారులు మేల్కొని చెల్లపేట చెరువు పునరుద్ధరణకు అత్యవసర చర్యలు చేపట్టాలని, లేకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభించాల్సి వస్తుందని హెచ్చరించారు. డాక్టర్ రాజేంద్ర సింగ్ వ్యక్తం చేసిన ఆవేదన ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసే విధంగా ఉందన్నారు.

## 33వ వార్డులో ఆలయ పాలక మండళ్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : బుధవారం 33వ వార్డు పరిధిలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ నీలమ్మ వేపచెట్టు అమ్మవారి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం మరియు శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమాలలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్‌లు, పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారిని అభినందించిన ఎమ్మెల్యే, ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో పాలక మండలి సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఆలయాలు ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువులని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ సహకారంతో ఆలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయాల పురోభివృద్ధి కోసం పాలక మండలి సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మాజీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ , కార్పొరేటర్ వసంత లక్ష్మీ జి కె , బీజేపీ సీనియర్ నాయకులు విజయానంద రెడ్డి, స్థానిక వార్డు అధ్యక్షులు ఆకుల రాజు ,ఆలయ కమిటీ చైర్మన్ లు,ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు ,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధునాతన సదుపాయాలతో లే అవుట్లు అభివృద్ధి



ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : వి ఎం ఆర్ డి ఎ ద్వారా అధునాతన సదుపాయాలతో కూడిన లే అవుట్ల అభివృద్ధి చేయటానికి సిద్ధంగా ఉన్నామని, అందుకు భూములు ఇచ్చిన 161 మంది రైతులకు అండగా ఉంటామని విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ ఐఏఎస్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం సమావేశ మందిరంలో రామవరం, జి ఎస్ అగ్రహారం లే అవుట్ల కి సంబంధించి రైతులతో, వి ఎం ఆర్ డి ఎ ఇంజనీరింగ్, ప్రణాళిక, ఎస్టేట్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు లే అవుట్లను వి ఎం ఆర్ డి ఎ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, అభివృద్ధి చేయాలని నిర్ణయించటం జరిగిందన్నారు. లే అవుట్ వద్దకు చేరుకునేలా అవసరాన్ని బట్టి 100 అడుగుల రహదారుల నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా లే అవుట్ ల్లో పార్క్, ఆర్చి(ప్రవేశ ద్వారం), చిల్డ్రన్ ప్లే ఏరియా వంటి వాటితో పాటు అధునాతన సదుపాయాలతో మోడల్ లే అవుట్ గా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. అదే విధంగా రైతులకు కేటాయించాల్సిన ప్లాట్ లను కూడా త్వరితగతిన ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్, ప్రణాళిక విభాగ అధికారుల సమన్వయంతో పని అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నాటికి లే అవుట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి దివ్య లత, ఓ ఎస్ డి కృష్ణా నాయక్, డి ఎఫ్ ఓ శిరీష , ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది, రామవరం, జి ఎస్ అగ్రహారం ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ..



ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : రెండేళ్లుగా చంద్రబాబు దుర్మార్గ, రాక్షస, అరాచక పాలనను ప్రజలకు తెలియజేసే "వెన్నుపోటుకు రెండేళ్ళు" పోస్టర్ ఆవిష్కరణ విశాఖ ఉత్తర నియోజకవర్గానికి సంబంధించిన కార్యక్రమం విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షుడు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు గారు.. ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాధం, పేడాడ రమణికుమారి,ఉత్తరాంధ్ర ప్రచార విభాగం అధ్యక్షులు రవిరాజు,మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,మాజీ కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,అల్లు శంకరరావు,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,జి.వి రమణి,దల్లి రామకృష్ణ,వార్డు అధ్యక్షులు పైడి రమణ,గుడ్ల అశోక్ రెడ్డి,బొడ్డేటి కిరణ్,బీశెట్టి ప్రసాద్,బలిరెడ్డి గోవింద్,డోప్ప శ్రీను,వేణు,ఎర్రంశెట్టి శ్రీనివాసరావు,రాష్ట్ర,జోనల్,జిల్లా,నియోజకవర్గ నాయకులు కిరణ్ రాజు,తాడి జగన్నాధరెడ్డి,తుళ్ళి చంద్రశేఖర్,అంబటి శైలేష్,యం.సునీల్,బాణాల తరుణ్,బోగవల్లి గోవింద్, ఆడారి దివ్యకల, పి.ఈశ్వరి, రాధ, రేవతిరావు, కర్రీ రామారెడ్డి, నీలి రవి,కోడూరి సత్యనారాయణ, సాయి, కోడూరి సుశిల,శ్యామల, బొడ్డేటి గంగామహేష్, సబ్బవరపు శ్రీను, వార్డు పరిశీలకులు షేక్ బాబ్జి, రాఘవులు, బద్రి, బోణి అప్పారావు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు మువ్వల సంతోష్, హరికృష్ణ, తాటిపూడి రత్నం, కోట్యాడ సూర్య, సీనియర్ నాయకులు మునిర్ ఖాన్, సుజాత, శ్రావణ్, శివప్రసాద్, బొట్ట రాజు, సురేష్, రాము,ఆదిలక్ష్మీ, సీతాకుమారి, గణేష్, కృపా, మోహన్, వినీల్, జామిదాసు, ప్రసాద్ రాజు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలనుతక్షణమే ఉపసంహరించుకోవాలి :సిపిఎం




పాములపాడు జూన్ 03 యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలో విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు పాములపాడు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలని, ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయానికి అవసరమైన డి ఏ పి యూరియా కాంప్లెక్స్ రకాల ఎరువుల ధరలను తగ్గించి కొరత లేకుండా సరఫరా చేయాలని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని సాకుగా చూపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిజల్ పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలను ఇష్టానుసారంగా పెంచి సామాన్య ప్రజానీకంపై మోయలేని ధరల భారాన్ని మోపాయని విమర్శించారు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని వాటి ప్రభావం సామాన్య ప్రజానీకంపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు సామాన్య ప్రజలపై భారము మోపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ధరలను పెంచుతున్నాయి తప్ప వాటిని తగ్గించే ఆలోచన చేయకపోవడం దుర్మార్గమన్నారు రాష్ట్రంలోని పాలకులు మాటలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు తప్ప మాట ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు ఆడబిడ్డ నిధి నిరుద్యోగ భృతి ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ పథకం వంటి వాటిని గాలికి వదిలేసి మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు అలాగే ఎరువుల కంపెనీలు ఎరువుల ధరలు పెంచి అన్నదాతల నడ్డి విరుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.యుద్ధం ప్రభావంతో ఉత్పత్తి ఖర్చులు పెరిగితే కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ ఇవ్వాలి తప్ప ధరలు పెంచడానికి అనుమతినివ్వడం రైతులను నిలువునా ముంచడమే తప్ప ఇంకొకటి కాదన్నారు ఇప్పటికే పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. పెట్టుబడి పెట్టలేక అప్పులపాలవుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినైన స్పర్శ లేదని విమర్శించారు ప్రభుత్వ సహకార ప్రవేట్ రంగాలలోని కంపెనీలు ఎరువుల ధరలు పెంచకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వ ఆయిల్ కంపెనీలు పెట్రోల్ డీజిల్ ధరలను లీటరుకు ఐదు రూపాయల నుంచి పది రూపాయల మధ్య పెంచాయన్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న ఈ సీజన్లో ఇప్పుడు ఎరువుల ధరలు పెరగడం వల్ల రైతును వ్యవసాయం నుండి దూరం చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండగానే ఎరువుల ధరలు పెంచడం రైతాంగానికి మోయలేని భారమవుతుందన్నారు. ఒక్కో బస్తాకు రూ.125 నుండి 300లు పెంపుదల వలన రాష్ట్ర రైతాంగంపై రూ.800 కోట్ల భారం పడనున్నదని విచారం వ్యక్తం చేశారు ఎరువుల దుకాణాల వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఎరువుల ధరలు పెంచకుండా, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచిన పరిస్థితిని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు ధరలను తగ్గించకపోతే రానున్న రోజుల్లో ప్రజానీకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి సోమన్న పాల్గొన్నారు

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసగించేందుకే డీఎస్సీ 2025 మెరిట్ లిస్టును బయట పెట్టలేదు

**బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జి బిగాడి అరుణ్ కుమార్.**



కర్నూలు ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : కర్నూలు జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో జరిగిన "ప్రెస్ మీట్" నందు బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జిబిగాడి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసగించేందుకే "డీఎస్సీ 2025 మెరిట్ లిస్టు" ను బయట పెట్టలేదు. గతంలో జరిగిన అన్ని డీఎస్సీల మెరిట్ లిస్టులను ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా బయట పెట్టేవి. ప్రస్తుతం ఉన్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ 2025 మెరిట్ లిస్టును మాత్రమే బయట పెట్టలేదు. ఇందుకు ప్రధాన కారణం ఎకనామికల్ వీకర్ సెక్షన్ (ఇ.డబ్ల్యు.ఎస్). ఇ.డబ్ల్యు.ఎస్. అంటే ఆర్థికంగా వెనకబడిన ఓసీ కులాలకు రిజర్వేషన్ కల్పించేది. ఈ ఇ.డబ్ల్యు.ఎస్.ను డీఎస్సీ 2025లో అమలు చేయుట వలన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థుల మార్కులు కంటే ఓసీ అభ్యర్థుల మార్కులు తక్కువ. అందువలన డీఎస్సీ 2025 మెరిట్ లిస్టును బయట పెట్టలేదు. ఈ మెరిట్ లిస్టును బయట పెట్టితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థుల మార్కులు ఎక్కువగా ఉన్నా, తక్కువ మార్కులు వచ్చిన ఓసీ అభ్యర్థులకు ఏ విధంగా టీచర్ ఉద్యోగాలు వస్తాయినే ప్రశ్న ఉత్పన్నమౌతుంది. అప్పుడు చంద్రబాబు ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మోసం, దగా చేసిందనే ఆలోచన కలుగుతుందనే దుర్మార్గమైన ఆలోచనతోనే డీఎస్సీ 2025 మెరిట్ లిస్టును బయట పెట్టలేదు. టిడిపి అంటే బీసీల పార్టీ – బీసీల పార్టీ అంటే టిడిపి అని చెప్పుకొనే చంద్రబాబు తమిళనాడు రాష్ట్రంలో ఇ.డబ్ల్యు.ఎస్.ను అమలు చేయక పోయినా ఈ రాష్ట్రంలో ఎందుకు అమలు చేస్తున్నారు అంటే న్యాయంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రావాల్సిన ఉద్యోగాలను కమ్మ, రెడ్డి కులాల తోపాటు ఇతర ఓసీ కులాలకు అక్రమ మార్గంలో దోచి పెట్టేందుకే. నిజానికి ఇ.డబ్ల్యు.ఎస్.ను రాష్ట్రంలో మొదట అమలు చేసింది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ఇక్కడ జగన్ చంద్రబాబు ఇద్దరు కూడా తమ ఓసీ కులాల అభ్యర్థులకు దొంగ చాటుగా ఉద్యోగాలను కల్పించేందుకే ఇ.డబ్ల్యు.ఎస్.ను అమలు చేస్తున్నారు. దాదాపు 9నెలలు తర్వాత డీఎస్సీ 2025లో అక్రమాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ జరపాలని వైసిపి నేతలు డిమాండ్ చేస్తుంటే ఇందుకు విద్యాశాఖ హారిజాంటల్ రిజర్వేషన్ అమలు తీరును అర్థం చేసుకోవాలని లేదంటే క్రిమినల్ కేసులు పెడతామని బెదిరిస్తున్నది. కాని ఈ సందర్భంలో బీఎస్పీ కూడా ఏమి అంటున్నదంటే వైసిపి డిమాండ్ ను స్వాగతిస్తూ సీబీఐతో విచారణ జరిపి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కంటే తక్కువ మార్కులు వచ్చిన ఓసీ అభ్యర్థులకు ఇచ్చిన ఉద్యోగాలను రద్దు పరిచి, వీటిని ఎక్కువ మార్కులు వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అర్థం చేసుకోకుండా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వేస్తున్నంత కాలం ఇ.డబ్ల్యు.ఎస్.ను అమలు చేస్తూనే ఉంటారు. కేవలం ఒక టీచర్ ఉద్యోగాలకే కాదు రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల ఉద్యోగాల భర్తీలో కూడా ఇ.డబ్ల్యు.ఎస్.ను అమలు చేస్తూనే ఉంటారు. కనుక బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహాశయుల్లారా! ఇప్పటికైనా వైసిపి, టిడిపి పార్టీలకు ఓట్లు వేసే కార్యక్రమాన్ని బంద్ చేసి బీఎస్పీకి ఓట్లు వేసుకొంటే తమిళనాడు రాష్ట్రంలో ఇ.డబ్ల్యు.ఎస్.ను అమలు చేయని విధంగా ఈ రాష్ట్రంలో కూడా అమలు చేయని పరిస్థితిని బీఎస్పీ తీసుకువస్తుందని మనవి చేస్తున్నామని తెలియజేశారు.

## జీవీఎంసీ ఈస్ట్, భీమిలి జోన్లలో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**లాసన్స్ బే కాలనీ బీచ్ రోడ్డు, భీమిలి గంటస్తంభం పరిసరాల్లో పారిశుధ్య పనుల పరిశీలన**

**పారిశుధ్య విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరిక**







ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్ : పారిశుధ్య విధుల నిర్వహణ లో లోపాలు ఉంటే సహించేది లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, పారిశుధ్య కార్మికుల నుండి ప్రజారోగ్య అధికారుల వరకు నిత్యం చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ,విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణ, అభివృద్ధి లక్ష్యంగా పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఈస్ట్ జోన్ ,భీమిలి జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య విధుల నిర్వహణపై ఆకస్మిక పర్యటన నిర్వహించారు. కమిషనర్ ముందుగా ఈస్ట్ జోన్ 19వ వార్డు పరిధిలోని లాసన్స్ బే కాలనీ బీచ్ రోడ్డు పరిసర ప్రాంతలు,భీమిలి జోన్ 3వ వార్డు పరిధిలోని గంటస్తంభం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించి బీచ్ రోడ్డు పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, పర్యాటకులు ఎక్కువగా వచ్చే ప్రాంతం కాబట్టి పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని అధికారులను ఆదేశించారు. నిత్యం కాలువల పరిశుభ్రత, చెత్త సేకరణ, తరలింపు ప్రక్రియను అడిగి ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు ఉదయాన్నే ఇంటింటి నుండి వ్యర్ధాల సేకరణ, తరలింపు,వీధులు, రోడ్ల పరిశుభ్రత పక్కాగా శత శాతం జరగాలని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికుల హాజరుపనుల్లో ఎటువంటి అలసత్వాన్ని సహించేది లేదని, విధులకు గైర్హాజరయ్యే వారిపై మరియు నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా నిరంతరం నిఘా ఉంచాలని ,నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య సిబ్బంది,అధికారుల పాత్ర కీలకమన్నారు.భీమిలి జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ ను, శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు.ఈ పర్యటనలో జీవీఎంసీ ఈస్ట్, భీమిలి జోనల్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, వార్డు సచివాలయ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణానది తీరంలో ప్రత్యేక నిఘ

**సిద్దేశ్వరం బోటుఘాట్ పరిశీలన**

**సీఐ సురేష్ కుమార్ రెడ్డి**

**ఎస్ఐ జయశేఖర్**



కొత్తపల్లి జూన్ 3 యువతరం న్యూస్ : ఈ నెల 5 వ తేదిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమశిల సోమేశ్వరాలయాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆత్మకూరు గ్రామీణ సీఐ సురేష్ కుమార్ రెడ్డి , కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ తో కలసి కృష్ణానది తీరంలో రెండు రోజులపాటు ప్రత్యేక నిఘ పాటు పోలీసు నిఘా ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా సిద్దేశ్వరం బోటఘాట్ ప్రదేశాన్ని పరిశీలించారు.సంగమేశ్వరం, సిద్దేశ్వరం ఘాట్ల నుంచి బోటు ప్రయాణాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవ్వరైనా మరబోట్లు తిప్పితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను దృష్టిలో ఉంచుకొని సంగమేశ్వరం, సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జనాలగూడెం గ్రామాల కృష్ణానది తీరం వెంట 16 పోలీసు సిబ్బంది, ఒక ఆర్ఎస్ఐతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అనుమానితులపై నిఘా ఉంచినట్లు వారు వెల్లడించారు. వీరితో పాటు నంద్యాల రిజర్వ్ ఇన్స్పెక్టర్ బాబు, సిబ్బంది ఉన్నారు.

## యూరియా వాడకం తగ్గించాలి

**మండల వ్యవసాయ అధికారి అమ్మిరున్నిసా బేగం**




కొత్తపల్లి జూన్ 3 యువతరం న్యూస్ : వ్యవసాయంలో యూరియా అధిక వినియోగాన్ని తగ్గించడం, భూసారాన్ని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి అమ్మిరున్నిసా బేగం రైతులకు సూచించారు. ఆమె బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో యూరియా వినియోగం పై రైతులకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గ చూపాలన్నారు.పంట వ్యర్థాలు కలియ దున్నడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. రైతులు ఎక్కువ దిగుబడికి ఆశపడి ఎక్కువ మొత్తంలో రసాయన ఎరువులు వాడటం వలన నేల సారాన్ని కోల్పోతుందన్నారు. రైతులు ప్రవేట్ డీలర్లు సొసైటీల ద్వారా ఎరువులు పొందాలంటే రైతుల యొక్క పేరు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరు తో రూపొందించిన పోస్టర్, బుక్ లెట్ ఆవిష్కరణ



సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్.

కర్నూలు ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్: పాణ్యం నియోజకవర్గం..వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి వారి కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో రూపొందించిన పోస్టర్, బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.

**కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...**

"సూపర్ సిక్స్" పేరుతో ఇచ్చిన హామీలు నేడు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచారని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రెండేళ్లు గడిచినా ఆ హామీ ఎక్కడ అమలైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన ఆడబిడ్డ నిధి ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని, మహిళలను ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకుని ఇప్పుడు పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. అలాగే 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా బుట్టదాఖలు చేశారని విమర్శించారు. రైతులకు మద్దతు ధరలు, సంక్షేమ పథకాలు, ఉద్యోగులకు హామీలు, యువతకు ఉపాధి అవకాశాలు అంటూ ఎన్నో వాగ్దానాలు చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో హామీని ఒక్కొక్కటిగా మరిచిపోయిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేని ప్రభుత్వం నైతికంగా అధికారంలో కొనసాగే హక్కును కోల్పోయిందన్నారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో నెలకొన్న అనుమానాలు, అభ్యర్థుల సందేహాలను వెంటనే నివృత్తి చేసి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కల్లూరు అర్బన్ మాజీ కార్పొరేటర్లు,కల్లూరు మండల నాయకులు, అనుబంధ విభాగంలో వివిధ హోదాల్లో ఉన్నవారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి నరసింహ స్వామివారి దేవస్థానం తల నీలాలు వేలం పాటలో పాల్గొనేవారు

**రూ:10,00,000/- డిపాజిట్ కట్టాలి.**

(బేతంచర్ల ప్రతినిధి జూన్ 3 యువతరం న్యూస్) : 1-7-2026- నుండి 30-6-2027-11/2026 22:12-05-2026 శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించు తలనీలాలు తేది: 01-07-2026 నుండి 30-06-2027 (12 నెలలు) కాలపరిమితికి ప్రోగు చేసుకొను హక్కు ఈ టెండరు, షీల్డు టెండరు కం బహిరంగ వేలంపాట షరతులునంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం లోని ఆర్.యస్.రంగాపురం గ్రామ సమీపాన వెలసిన శ్రీ మద్దులేటి నరసింహ స్వామివారి దేవస్థానం హక్కుభుక్తమైన శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించు తలనీలాలు ప్రోగుచేసుకొనే హక్కు ఒక సంవత్సరమునకు అనగా తేది: 01-07-2026 నుండి 30-06-2027 వరకు లీజుకు ఇచ్చుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం నందు దేవదాయ శాఖ అధికారులు,ధర్మకర్తల మండలి సమక్షంలో తేది: 05-06-2026 ఉ. 10:00 గం.లకు నిర్వహించునటువంటి బహిరంగవేలం వేలంపాట షరతులు.

వేలంపాట షరతులు

1) ఈ బహిరంగవేలంపాట శ్రీయుత కమీషనరు, దేవదాయ శాఖ, వారి తుది ఆమోదపు ఉత్తర్వుల మంజూరుకు లోబడి శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం, కార్యనిర్వహణాధికారి వారిచే జరుపబడుచున్నది.




2) శ్రీయుత కమీషనరు, దేవదాయ శాఖ, విజయవాడ వారి ఉత్తర్వులకు లోబడి హెచ్చుపాట దారులు హెచ్చుపాట ఆమోదించిన 15 రోజులలోగా రూ:100/నాన్ జ్యూడిషియల్ స్టాంపు పేపరుపై హెచ్చుపాట మొత్తమునకు అగ్రిమెంటు వ్రాయించి రిజిష్టరు చేయించి ఇవ్వవలెను.

3) బహిరంగవేలంపాటలో పాల్గొనదలచినవారు రూ:10,లక్షల రూపాయలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను.

4) తలనీలాలు ప్రోగుచేసుకొనెడి హక్కు వేలంలో పాల్గొనదలచిన వారు తమ ధరావత్తు మొత్తమును కార్యనిర్వహణాధికారి శ్రీ మద్దులేటి నరసింహ స్వామి దేవస్థానం పేరున డిడి ద్వారా చెల్లించవలెను.

5) షీల్డు టెండరు నందు పాల్గొను వారు ముందుగా ధరావత్తు మొత్తము రూ:10, లక్షల రూపాయలు డి డి ద్వారా చెల్లించవలెను.అట్లు చెల్లించని వారి షీల్డ్ టెండరు తెరువబడదు.

6) ముందుగా బహిరంగ వేలం నిర్వహించి హెచ్చుపాటను గుర్తించి,అనంతరము ఈ-టెండరు ఫైనాన్స్ బిడ్ ను, మరియు ఆ తరువాత టెండరు బాక్సును తెరచి, ఏ మొత్తము ఎక్కువగా ఉన్న ఆ మొత్తము అర్హత పొందిన బిడ్ గా నిర్ణయించబడును.

7) అర్హత పొందిన హెచ్చుపాటదారుడు డిపాజిట్ మొత్తము కాకుండా,హెచ్చుపాట మొత్తములో పాట సగభాగము మొత్తమును పాట ముగిసిన వెంటనే (డి డి ద్వారా కానీ,నగదు కానీ) చెల్లించవలెను, మిగిలిన మొత్తమును తేది: 31-12-2026 లోపు చెల్లించవలెను.

8) హెచ్చుపాటదారుని పాట సమంజసముగా ఉన్నయెడల మాత్రమే శ్రీయుత కమీషనరు, దేవదాయ శాఖ, విజయవాడ వారి ఉత్తర్వులకు లోబడి లైసెన్స్ హక్కు వారికి కేటాయించబడును, ఈ విషయంలో ఏదేని సమస్య వచ్చిన శ్రీయుత కమీషనరు, దేవదాయ శాఖ వారిదే తుది నిర్ణయము.

# ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ హిత జీవన విధానాలను అలవర్చుకోవాలి




## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు

## పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరగాలి





నంద్యాల ప్రతినిధి జూన్ 03 యువతరం న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 5వ తేదీన నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) మరియు అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పలు ప్రత్యేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను ఆవిష్కరించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు, పర్యావరణ హిత జీవన విధానాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే, "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో స్థానిక ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఫిర్యాదుదారులు పాల్గొననున్న నేపథ్యంలో, వారందరికీ జూట్ బ్యాగులు మరియు మొక్కలను పంపిణీ చేసేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రజలను మరింతగా భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. వాతావరణ మార్పులు, కాలుష్య సమస్యలు మరియు సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి మరియు అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జూన్ 20వ తేదీలోపు జిల్లాలో 8 లక్షల విత్తన బంతులు (సీడ్ బాల్స్) తయారు చేసి సిద్ధంగా ఉంచేలా సోషల్ ఫారెస్ట్రీ డివిజనల్ ఫారెస్ట్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ విత్తన బంతులను అటవీ ప్రాంతాలు మరియు ఖాళీ భూముల్లో విస్తృతంగా చల్లడం ద్వారా హరిత విస్తీర్ణాన్ని పెంచే చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మరియు సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

# మీరు చేసే ఈ చిన్న తప్పులు మీ దంతాలకు శాపంగా మారుతున్నాయని తెలుసా



దంతాల మీద ఉండే తెల్లటి పొర ఎనామెల్ మన పళ్లకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. అయితే ఇటీవలి కాలంలో భారతీయులలో ఈ పొర వేగంగా క్షీణిస్తోందని దంత వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వృద్ధాప్యం వల్ల మాత్రమే కాకుండా, మనం నిత్యం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా పళ్ళు బలహీనంగా మారుతున్నాయని, తద్వారా తీవ్రమైన సెన్సిటివిటీ సమస్యలు తలెత్తుతున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**దైనందిన అలవాట్లు:** చాలామంది పళ్ళు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో దంతాలను చాలా వేగంగా, గట్టిగా రుద్దుతుంటారు. ముఖ్యంగా గట్టి బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌లను వాడటం వల్ల పళ్ళపై ఉండే సహజమైన ఎనామెల్ పొర క్రమంగా అరిగిపోతుంది. దీనివల్ల పళ్ళు సెన్సిటివిటీకి గురై, చల్లని లేదా వేడి పదార్థాలు తీసుకున్నప్పుడు తీవ్రమైన నొప్పి వస్తుంది. మరోవైపు నేటి ఆధునిక ఆహారపు అలవాట్లు కూడా దంతాలకు ముప్పుగా మారాయి. అలాగే శరీరంలో తగినంత నీరు లేకపోవడం వల్ల లాలాజలం ఉత్పత్తి తగ్గి, నోటిలోని ఆమ్లాలు దంతాలను మరింతగా దెబ్బతీస్తాయి. లాలాజలం అనేది దంతాలకు సహజమైన రక్షణను అందిస్తుంది, కాబట్టి రోజంతా తగినంత నీరు తాగడం చాలా అవసరం.

**కృత్రిమ పద్ధతులు:** తెల్లని చిరునవ్వు కోసం సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందిన నిమ్మరసం, బేకింగ్ సోడా లేదా బొగ్గు వంటి ఇంటి చిట్కాలను పాటించడం దంతాల పాలిట శాపంగా మారుతోంది. ఇవి తాత్కాలికంగా పళ్ళను తెల్లగా చేసినప్పటికీ, వాటిలోని ఘాటైన పదార్థాలు ఎనామెల్‌ను శాశ్వతంగా తొలగిస్తాయి. ఒక్కసారి ఎనామెల్ పొర పోతే అది మళ్ళీ తిరిగి రాదు. అందుకే సాధారణ టూత్‌పేస్టుల కంటే దంతాల ఎనామెల్‌ను రక్షించే ప్రత్యేకమైన పేస్టులను వాడటం మంచిది. ఇవి కాకుండా ఆమ్లాల దాడి నుండి రక్షిస్తాయి. దంతవైద్యుల సలహాతో సరైన పద్ధతులను పాటించడం వల్ల మాత్రమే మన చిరునవ్వుతో పాటు దంతాల ఆరోగ్యాన్ని పదికాలాల పాటు కాపాడుకోగలం.

# దాసరి కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**నాలుగేళ్లుగా అవస్థలు పడిన కాలనీవాసులకు ఊరట**

**ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ చొరవతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు**



వెల్దుర్తి జూన్ 3 యువతరం న్యూస్:మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న దాసరి కాలనీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత నాలుగు సంవత్సరాలుగా స్వచ్ఛమైన తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసుల ఆవేదనకు స్పందించిన పత్తికొండ ఎమ్మెల్యే కె. శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ నిధులతో నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో సమన్వయం చేసి పనులను వేగవంతం చేశారు. దీంతో కాలనీలోని కుటుంబాలకు తాగునీటి సరఫరా ప్రారంభమైంది. ఇప్పటి వరకు తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు, చిన్నారులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారి తాగునీటి కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేదని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని, అయితే ఇటీవల ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో తమ కష్టాలు తీరాయని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా వెంటాడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కె. ఈ శ్యామ్‌కుమార్, మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు.

# ఎవరైనా స్పృహ కోల్పోతే, నీరు తాపుతున్నారా అయితే ప్రమాదాన్ని ఇంకా పెంచుతున్నట్టే




ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోతే, మనం వెంటనే చేసే పని వారి ముఖంపై నీళ్లు చల్లడం లేదా నోటి ద్వారా నీటిని తాగించడానికి ప్రయత్నించడం. అయితే, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం చేసే ఈ చిన్న పొరపాటు కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. ఒక వ్యక్తి స్పృహలో లేనప్పుడు వారి శరీరం సాధారణంగా స్పందించదు, ముఖ్యంగా మింగే సామర్థ్యం దెబ్బతింటుంది. అటువంటప్పుడు మనం ఇచ్చే నీరు ఆహార నాళానికి బదులు శ్వాస నాళం ద్వారా ఊపిరితిత్తుల్లోకి చేరే ప్రమాదం ఉంది. దీనివల్ల శ్వాస ఆడక రోగి పరిస్థితి మరింత విషమించవచ్చు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సరైన ప్రథమ చికిత్స ఎలా అందించాలో ఇక్కడ వివరంగా తెలుసుకోండి.

### నీరు ఎందుకు ఇవ్వకూడదు?

వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వారి శ్వాసకోశ వ్యవస్థ రక్షణ యంత్రాంగం సరిగ్గా పనిచేయదు. వారికి నీరు ఇస్తే, ఆ నీరు ఊపిరితిత్తులలో చిక్కుకుపోయి ఆస్పిరేషన్ (ూంజూఱతీఫఱశీఅ) కు దారితీయవచ్చు. దీనివల్ల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ లేదా శ్వాస నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం వల్ల స్పృహ కోల్పోతే, వారికి గ్లూకోజ్ అవసరం ఉంటుంది కానీ నీళ్లు తాగించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు, పైగా అది సమస్యను క్లిష్టతరం చేస్తుంది.

### స్పృహ కోల్పోతే ఏం చేయాలి?

ఎవరైనా స్పృహ కోల్పోయినప్పుడు మొదటగా వారిని సురక్షితమైన చదునైన ప్రదేశంలో పడుకోబెట్టాలి. వారి చుట్టూ జనం గుమిగూడకుండా చూసి, గాలి ధారాళంగా అందేలా చూడాలి. రోగి శ్వాస తీసుకుంటున్నారో లేదో గమనించాలి. ఒకవేళ వాంతులు అవుతుంటే, అవి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా వారిని పక్కకు (=వఙశీజవతీఎ జూశీంఱఫఱశీఅ) తిప్పి పడుకోబెట్టాలి. వారి బట్టలను వదులు చేసి, శరీరం చల్లబడకుండా చూడాలి. కొంత సమయం తర్వాత స్పృహ వచ్చినా వెంటనే నీళ్లు ఇవ్వకుండా, వారు పూర్తిగా కోలుకునే వరకు నిశితంగా గమనించాలి. ఒకవేళ వ్యక్తి పదే పదే స్పృహ తప్పుతుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించాలి.

### అత్యవసర పరిస్థితుల్లో

స్పృహ కోల్పోయిన వ్యక్తిలో శ్వాస లేకపోయినా లేదా నాడి అందకపోయినా, వెంటనే సీపీఆర్ ప్రారంభించడం చాలా ముఖ్యం. అంబులెన్స్ వచ్చేలోపు అందించే ఈ ప్రథమ చికిత్స రోగిని మృత్యుముఖం నుండి కాపాడగలదు. గుండెపోటు, పక్షవాతం లేదా తీవ్రమైన వడదెబ్బ కారణంగా కూడా స్పృహ తప్పవచ్చు కాబట్టి ప్రతి నిమిషం విలువైనదిగా భావించాలి. కంగారు పడకుండా అప్రమత్తంగా ఉండి వైద్య సహాయం అందేలా చూడటమే మన మొదటి బాధ్యత. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు తాగించాలనే ఆలోచన సహాయం కంటే హానికే ఎక్కువ అవకాశం ఇస్తుంది. సరైన ప్రథమ చికిత్స పద్ధతులు తెలుసుకోవడం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు. ఈ సమాచారం వైద్య నిపుణుల సలహాలు ఎమర్జెన్సీ ప్రోటోకాల్స్ ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా అత్యవసర పరిస్థితిలో వెంటనే 108 లేదా స్థానిక అంబులెన్స్ సేవలకు ఫోన్ చేయండి. మీకు సీపీఆర్ శిక్షణ లేకపోతే, ఫోన్ ద్వారా వైద్య నిపుణుల సూచనలు పాటిస్తూ సహాయం అందించండి. రోగి పరిస్థితిని బట్టి చికిత్స మారుతుంటుంది, కాబట్టి నిపుణుల పర్యవేక్షణ అత్యవసరం.

# నిద్రలో నోటితో శ్వాస తీసుకుంటున్నారా దాని వల్ల కలిగే నష్టాలేంటో తెలిస్తే షాకవుతారు



సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల నోటిలో తేమ సమతుల్యంగా ఉంటుంది. కానీ నోటి ద్వారా శ్వాస తీసుకున్నప్పుడు లాలాజలం ఆవిరైపోయి నోరు పొడిబారిపోతుంది. దీనివల్ల దంతాలపై ఉండే రక్షణ పొర కరిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ పరిస్థితి పళ్ళను పుచ్చిపోయేలా చేయడమే కాకుండా ఇతర దంత సమస్యలకు దారితీస్తుంది. చాలా మందికి నిద్రలో తెలియకుండానే నోరు తెరిచి శ్వాస తీసుకునే అలవాటు ఉంటుంది. అయితే ఈ చిన్న అలవాటు మీ దంతాల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని మీకు తెలుసా? నిద్రలో నోటి ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల దంతక్షయం వచ్చే ప్రమాదం పెరుగుతుందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. నోటి లోపల ఉండే తేమ తగ్గిపోవడం వల్ల దంతాలను కాపాడే సహజ సిద్ధమైన రక్షణ వ్యవస్థ దెబ్బతింటుంది.

**బ్యాక్టీరియా వృద్ధి:** నిద్రలో నోరు తెరిచి ఉంచడం వల్ల నోటిలోని ఆమ్ల గుణాలు పెరుగుతాయి. సాధారణంగా నోటిలో ఉండాల్సిన స్థాయి కంటే ఆమ్లత్వం పెరిగినప్పుడు దంతాల మీద ఉండే ఎనామెల్ పొర మెత్తబడి కరిగిపోతుంది. దీనివల్ల దంతాలలోని ఖనిజ లవణాలు తగ్గిపోయి అవి బలహీనపడతాయి. దీనివల్ల పళ్ళు త్వరగా పుచ్చిపోవడం లేదా పళ్ళ మధ్య ఖాళీలు ఏర్పడటం వంటివి జరుగుతాయి. నిద్రలో ఇలా శ్వాస తీసుకోవడం వల్ల శరీరానికి అందాల్సిన ఆక్సిజన్ స్థాయిలో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది.

**నివారణ మార్గాలు:** ఈ సమస్య నుండి బయటపడాలంటే ముందుగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. నిద్రపోయే భంగిమలో మార్పులు చేసుకోవడం వల్ల కొంతవరకు ఉపశమనం లభిస్తుంది. ఒకవేళ ముక్కు దిబ్బడ లేదా ఇతర శ్వాసకోశ సమస్యల వల్ల నోటితో శ్వాస తీసుకుంటుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రాత్రి పడుకునే ముందు దంతాలను శుభ్రంగా బ్రష్ చేయడం వల్ల బ్యాక్టీరియా వృద్ధిని అరికట్టవచ్చు.

## రోజువారీ డేటా, 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్.. తక్కువ ధరకే..!

జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా రీఛార్జ్ ధరల పెంపుతో అనేక మంది యూజర్లు కు పోర్టింగ్ అవుతున్నారు. దీంతోపాటు 4+, 5 నెట్ వర్క్ అందుబాటులోకి రానుండడం, తక్కువ ధరకే మెరుగైన ప్రయోజనాలు అందించడంతో వైపు మొగ్గుచూప ుతున్నారు. దీంతోపాటు ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) తక్కువ ధరలో అధిక డేటాతో కూడిన ప్రయోజనాలను అందిస్తోంది.ప్రస్తుతం అనేక ఆకట్టుకొనే ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ లను అందిస్తోంది. ఇతర ప్రైవేటు టెలికాం సంస్థల ప్లాన్ ల ధరలతో పోలిస్తే తక్కువ ధరకే సేవలు అందిస్తోంది. ఇటీవల 30 రోజుల వ్యాలిడిటీతో తక్కువ ధర రీఛార్జ్ ప్లాన్ అందుబాటులోకి వచ్చింది. మరియు 2 రోజువారీ డేటాను కూడా పొందవచ్చు. రూ.229 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ ద్వారా 30 రోజుల వ్యాలిడిటీని పొందవచ్చు. అన్‌లిమిటెడ్ కాలింగ్, రోజువారీ 100 లను అందిస్తోంది. ఈ ప్లాన్ లో భాగంగా రోజువారీ 2 డేటాను వినియోగించుకోవచ్చు. అంటే ప్లాన్ వ్యాలిడిటీలో 60 డేటాను పొందవచ్చు. 2 డేటాతో, 30 రోజుల వ్యాలిడిటీని కేవలం తక్కువ ధరకే అందిస్తోంది. దీంతోపాటు బీఎస్ఎన్ఎన్ రూ.1999 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ కాలింగ్ సహా రోజువారీ 100 లను పొందవచ్చు. దీంతోపాటు మొత్తంగా 600 హైస్పీడ్ డేటాను పొందవచ్చు. ఈ డేటా వ్యాలిడిటీ 365 రోజులు ఉంటుంది. అంటే రోజువారీ డేటా వినియోగంపై ఎటువంటి పరిమితి లేదు. దీంతోపాటు మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.2,399 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ ద్వారా 395 రోజుల వ్యాలిడిటీని కలిగి ఉంది. అంటే సగటున రూ.190 ఖర్చు కానుంది. ఈ ప్లాన్‌లో భాగంగా అన్‌లిమిటెడ్ కాలింగ్ సహా రోజుకు 100 లను పొందవచ్చు. రోజుకు 2 డేటాను పొందవచ్చు. ఈ ప్లాన్‌లో భాగంగా ట్యూన్స్, హార్డీ గేమ్స్, ఛాలెంజర్ అరీనా గేమ్స్ ప్రయోజనాలకు కూడా పొందవచ్చు.దీంతోపాటు తక్కువ ధరలో ఎక్కువ వ్యాలిడిటీ కలిగిన ప్లాన్ కోసం మరో రీఛార్జ్ ప్లాన్‌ను కలిగి ఉంది. ఈ రూ.197 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లో భాగంగా 70 రోజుల వ్యాలిడిటితో వస్తుంది. సిమ్ కార్డు యాక్టివ్‌గా ఉండాలనే భావించే వారికోసం ఈ ప్లాన్ ఉపయోగపడుతుంది. ఈ ప్లాన్‌లో భాగంగా మొదటి 15 రోజులపాటు రోజువారీ 2డేటా, కాలింగ్ సహా ప్రయోజనాలను పొందవచ్చు.గిజ్‌బాట్ తెలుగు వెబ్‌సైట్ గ్యాడ్జెట్లు సహా ఇతర టెక్ న్యూస్‌కు సంబంధించిన ఆసక్తికరమైన తాజా వార్తలను అందిస్తుంది. వివిధ సోషల్ మీడియాల ద్వారా సరికొత్త వార్తలను ఎప్పటికప్పుడు యూజర్లకు చేరవేస్తుంది. తాజా వార్తల కోసం సోషల్ మీడియా ఖాతాలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు. అలానే మీతోటి స్నేహితులతో ఈ వార్తను పంచుకోగలరు.

## విజయవంతంగా కక్ష్యలోకి ఈవోఎస్-08 ఉపగ్రహం, ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి..



ఇస్రో చేపట్టిన మరో ప్రయోగం విజయవంతమైంది. శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా శ్రీహరికోట ( షాంనుంచి ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్‌ను నింగిలోకి పంపింది.షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఈ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు.చిన్న చిన్న శాటిలైట్లను అభివృద్ధి చేయటం, అందుకు అనుకూలమైన పేలోడ్ పరికరాలను రూపొందించే లక్ష్యంలో భాగంగా ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది.ఇస్రో ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం.. విపత్తు నిర్వహణలో సాయపడటమే లక్ష్యం (వీడియోతో)'ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్' ఈవోఎస్-08ను (తక్కువ ఎత్తులోని భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఈ మిషన్ లక్ష్యం. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది

## ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్.. వస్తున్నారహో!



ఏఐ ఏరియా
'నాకు ఒక్క గర్ల్‌ఫ్రెండ్ కూడా లేదు' అని ఇక ముందు బాధపడనక్కర్లేదు!
ఈ గర్ల్‌ఫ్రెండ్స్‌తో హాయిగా సంభాషించవచ్చు..
'నాకు ఒక్క గర్ల్‌ఫ్రెండ్ కూడా లేదు' అని ఇక ముందు బాధపడనక్కర్లేదు.

ఎందుకంటే ఇప్పుడు ఏఐ గర్ల్‌ఫ్రెండ్ ట్రెండ్ నడుస్తోంది. ఈ గర్ల్‌ఫ్రెండ్స్‌తో హాయిగా సంభాషించవచ్చు. మనసులోని భావాలను పంచుకోవచ్చు. సలహాలు అడగవచ్చు. ఫొటోలు దిగవచ్చు. ప్రపంచవ్యాప్తంగా యువతలో ఎంతోమంది ఒంటరితనంలో బాధపడుతున్నారు. డిప్రెషన్ బారిన పడుతున్నారు. అలాంటి వారికి ఈ ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్ స్నేహహస్తాన్ని చాస్తున్నాయి.'నాకంటూ ఒకరు ఉన్నారు' అని భరోసా ఇస్తున్నాయి. ఏఐ డేటింగ్, ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్...లాంటి స్టార్టప్‌లు యూత్‌ను పలకరిస్తున్నాయి. 'హోలీ ఫ్యాన్స్' స్టార్టప్ ఇప్పటికే దూసుకుపోతుంది. 'వేర్‌యాజ్'లోని సౌలభ్యం ఏమిటంటే యూజర్లు ఐడియల్ వర్చువల్ గర్ల్‌ఫ్రెండ్‌ను క్రియేట్ చేసుకోవచ్చు.ఏఐ గర్ల్‌ఫ్రెండ్ చాట్-బాట్‌తో మరో మనిషితో మాట్లాడుతున్నట్లే కృత్రిమ గర్ల్‌ఫ్రెండ్‌తో సహజమైన భాషలో మాట్లాడవచ్చు. అడ్వాన్స్‌డ్ మోడల్స్ ఆఫ్ ఏఐలో 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ సిమ్యూలేటర్' ఒకటి. దీనిలో త్రీడి టెక్నాలజీ, ఏఆర్, వర్చువల్ రియాలిటీ ఫీచర్‌లు ఉంటాయి. మోస్ట్ రియలిస్టిక్ ఎక్స్‌పీరియన్స్‌ను యూజర్‌లకు చేరువ చేయడం ఏఐ గర్ల్‌ఫ్రెండ్ చాట్-బాట్ లక్ష్యం.

## అదరగొడుతున్న మ్యూచువల్ ఫండ్స్ ఎస్ఐపీ వృద్ధి.. పెట్టుబడిదారులకు పండగే..!




భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్ జూలైలో అత్యధికంగా రూ. 23,332 కోట్ల ఎస్ఐపీల ఇన్‌ఫ్లోను సాధించిందని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. ఈ ఇన్‌ఫ్లో జూన్‌లో రూ. 21,262 కోట్లుగా ఉంది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల ఇన్‌ఫ్లో ఇటీవలి పెరుగుదల కారణంగా మొత్తం మ్యూచువల్ ఫండ్ నిర్వహణలో ఆస్తులు (ఏయూఎం) జూన్‌లో 60.89 లక్షల కోట్ల నుంచి జూలైలో 64.69 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం గత నెలలో ఈక్విటీ ఫండ్స్‌లోకి మొత్తం ఇన్‌ఫ్లోలు 8.6 శాతం క్షీణించి రూ. 37,113.4 కోట్లకు చేరాయి. ఇది జూన్‌లో రూ. 40,608.19 కోట్లు ఉండగా, మ్యూచువల్ ఫండ్‌లలో ఈక్విటీ ఇన్‌ఫ్లో నమోదైన అత్యధికంగా మారింది. ఓపెన్-ఎండ్ ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు 41 నెలలుగా సజావుగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జూలైలో సెన్సెక్స్ 3.43 శాతం, నిఫ్టీ 3.92 శాతం పెరిగింది. రిటైల్ ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్‌లో నిరంతరం పెట్టుబడులు పెట్టడం వల్ల పరిశ్రమ వృద్ధి రేటు సానుకూలంగా ఉందని ఏఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని చెబుతున్నారు. ప్రస్తుతం రిటైల్ పెట్టుబడిదారుల ఆర్థిక వ్యూహంలో మ్యూచువల్ ఫండ్స్ ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. సెక్టోరల్ మరియు థీమాటిక్ ఫండ్స్‌లో గరిష్ట పెట్టుబడి కనిపిస్తోంది. జూలైలో ఈ విభాగంలో రూ.18,386.35 కోట్ల నికర పెట్టుబడి వచ్చింది. జూలైలో డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.1,19,587.60 కోట్ల నికర ఇన్‌ఫ్లో కూడా ఉంది. దీనికి విరుద్ధంగా జూన్‌లో రూ.1,07,357.62 కోట్ల నికర రాబడి నమోదైంది. స్వల్పకాలిక లిక్విడ్ ఫండ్ కేటగిరీలో రూ.70,060.88 కోట్లు, మనీ మార్కెట్ ఫండ్స్‌లో రూ.28,738.03 కోట్ల నికర ఇన్‌ఫ్లో ఉంది. జూలై పూర్తి నెలలో ఎఫ్‌పీఐలు ఈక్విటీ, డెట్‌లో రూ. 54,727 కోట్లను రాబట్టాయి. ఎన్ఎస్‌డిఎల్ డేటా ప్రకారం జూలైలో ఎఫ్‌పీఐలు ఈక్విటీలో రూ.32,364 కోట్లు, డెట్‌లో రూ.22,363 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఎఫ్‌పీఐ కార్యకలాపాలు గ్లోబల్ ఈక్విటీ మార్కెట్ల పనితీరు, డాలర్ ఇండెక్స్, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ సంఘటనల వల్ల ప్రభావితమవుతాయి.

## మీ ఫోన్ హ్యాక్ కాకూడదంటే ఈ టిప్స్ పాటించండి



ప్రస్తుత కాలంలో బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ ఆన్?లైన్?లోనే జరుగుతున్నాయి. దీంతో చాలా మంది బ్యాంకు లకు వెల్లడం మానేశారు. సులభంగా మొబైల్ బ్యాంకింగ్?, నెట్ బ్యాంకింగ్? చేయడానికే అలవాటు పడ్డారు.ఆన్‌లైన్ బ్యాంకింగ్ వల్ల ఆర్థిక కార్యకలాపాలు చాలా సులభతరంగా మారాయి. కానీ అదే సమయంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు నిరంతరం కొత్త కొత్త విధానాలతో వ్యక్తులను, సంస్థలను మోసాలకు పాల్పడుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ స్కామ్స్? గురించి.. డిజిటల్ పేమెంట్స్? మోసాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.భారతీయ అగ్ని క్షిపణి పితామహుడు ఆర్ఎన్ అగర్వాల్ కన్నుమూతప్రస్తుతం ఆన్లైన్ మోసాలు పెరిగాయి. ఓ లింక్ పంపి దానిని క్లిక్ చేయమని ప్రోత్సహించేలా మెసేజ్ పెడుతున్నారు. కొందరు గ్రహించి తిరస్కరిస్తున్నారు. కానీ మరి కొందరూ ఏదో ఆశతో నొక్కుతున్నారు. దీంతో వారికి తెలియకుండానే మీ ఖాతాలోని డబ్బు మాయమైపోతుంది. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా మొబైల్ ఫోన్ల ద్వారానే జరుగుతున్నాయి. అందువల్ల భద్రతా చర్యలు తీసుకోవాలి. సైబర్ స్కామర్‌లు స్కామ్‌లను నిర్వహించడానికి తరచుగా వినియోగదారు స్మార్ట్‌ఫోన్ %యాా%ని ఉపయోగిస్తారు. ఇవి మిమ్మల్ని రూపంలో హెచ్చరించగలవు. ఇది నిర్దిష్ట అప్లికేషన్‌లోని సున్నితమైన డేటాను లీక్ చేయగలదు. అందుకే స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఎప్పటికప్పుడు సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసుకోవాలి. దీనివల్ల మోసాల బారిన పడే ప్రమాదం తగ్గుతుంది. ఢిల్లీ- అమరావతి మధ్య ఇండిగో విమాన సర్వీసులు.. ఎప్పటి నుంచి అంటే..?సైబర్ నేరస్థులు తరచుగా స్పామ్, హానికరమైన లింక్‌లను రూపంలో పంపుతారు. లాభదాయకమైన ఆఫర్ల రూపంలో ఉంటాయి. ట్రస్ట్ లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా మీ మొబైల్‌ను హ్యాక్ చేయవచ్చు. సైబర్ మోసగాళ్లు ఇటీవల సిమ్ స్వాప్ స్కామ్‌లు చేస్తున్నారు. ఇందుకోసం నకిలీ సిమ్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ స్కామ్ బారిన పడకుండా ఉండేందుకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ సిమ్‌ను పాస్‌వర్డ్‌తో లాక్ చేయాలి. పాస్‌వర్డ్‌ను ఎట్టిపరిస్థితుల్లో కూడా ఎవ్వరికీ ఇవ్వొద్దు. బయట ఉన్నప్పుడు, మీ ఫోన్‌లో డేటా అయిపోతున్నప్పుడు పబ్లిక్ %ఔఱ-ఖీఱ%ని ఉపయోగించాల్సిన అవసరం ఉన్నట్లయితే, స్మార్ట్‌ఫోన్‌లో %ఙూచీ%ని డౌన్‌లోడ్ చేసుకోండి. ఇది మీ ఫోన్‌ను మోసాల నుండి రక్షిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ ఆధార్, బ్యాంకింగ్ సమాచారం యొక్క డిజిటల్ కాపీని ఫోన్‌లో ఉంచుతారు. కానీ సైబర్ అటాకర్లు ఫోన్ ని హ్యాక్ చేసి వాటిని తీసుకునే అవకాశం ఉంది. అందుకే ఫొటోల కోసం సెక్యూరిటీ పాస్ వర్డ్ పెట్టడం మంచిది.

## ఏకకాలంలో రెండేసి రాష్ట్రాలకు ఎన్నికలు: రాజీవ్ కుమార్



లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్ హర్యానా(అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ శుక్రవారం ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలదీనిపై రాజీవ్ కుమార్ మరింత వివరణ ఇస్తూ, గత పర్యాయం మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించామని, అప్పుడు జమ్మూకశ్మీర్ ఎన్నికల అంశం తెరపైకి రాలేదని అన్నారు. ఈ ఏడాది నాలుగు ఎన్నికలు ఉన్నాయని, ఇవి పూర్తయిన వెంటనే ఐదో రాష్ట్రానికి అసెంబ్లీకి ఎన్నికలు ఉంటాయని చెప్పారు. జమ్మూకశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర, జారా?ండ్, ఢిల్లీ ఎన్నికలు వరుసగా జరగాల్సి ఉన్నాయని చెప్పారు. భద్రతా బలగాలు అందుబాటులో ఉండే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రెండేసి రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. దీనికి తోడు, మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండటంతో పాటు వరుసగా పలు పండుగలు ఉండటం కూడా కారణాలని చెప్పారు.

## ఏఐ రంగంలో వెనుకపడ్డ గూగుల్.. కారణం ఇదే!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేస్‌లో టెక్ దిగ్గజం గూగుల్ వెనుకపడి ఉంది. దీనికి ప్రధాన కారణం రిమోట్ వర్క్ కాంపిటీటివ్ డ్రైవ్ కంటే వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కి ప్రాధాన్యమివ్వడమే అని గూగుల్ మాజీ సీఈఓ 'ఎరిక్ స్మిత్'ఆరోపించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ఎరిక్ స్మిత్ మాట్లాడుతూ.. ఓపెన్ఏఐ, ఆంత్రోపిక్ వంటి స్టార్టప్‌లు ఏఐ రంగంలో గణనీయమైన వృద్ధి సాధిస్తున్నాయని వెల్లడించారు. అయితే గూగుల్ ఏఐ రంగంలో విజయం సాధించడం కంటే కూడా వర్క్-లైఫ్ బ్యాలెన్స్, త్వరగా ఇంటికి వెళ్లడం వర్క్ ఫ్రమ్ హోమ్ వంటివి చాలా ముఖ్యమని గూగుల్ భావించిందని ఆయన అన్నారు.2001 నుంచి 2011 వరకు గూగుల్ సీఈఓగా వ్యవహరించిన ఎరిక్ స్మిత్ వేగవంతమైన సాంకేతిక పరిశ్రమలో పోటీ పడేందుకు అవసరమైన విధానాలను గురించి వెల్లడించారు. ఉద్యోగులను ఇంటి నుంచి పని చేయడానికి లేదా అనువైన షెడ్యూల్‌లను నిర్వహించడానికి అనుమతించడం వల్ల ప్రత్యర్థుతో పోటీ పడలేమని పేర్కొన్నారు.గతంలో స్మిత్ ఆఫీస్ నుంచి పని చేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. సమర్థవంతమైన నిర్వహణను నిర్మించడానికి.. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఇది కీలకమని వాదించారు. అయిత్ గూగుల్ ప్రస్తుత పని విధానాలు స్మిత్ క్యారెక్టరైజేషన్‌కు భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం గూగుల్

## ఒకే స్కీమ్‌తో 2 బెనిఫిట్స్.. 'ఫ్రీడమ్ సిప్'తో అధిక రాబడి నెలకు రూ.10 వేల పెన్షన్!




మీరు మంచి పెట్టుబడి స్కీమ్ కోసం చూస్తున్నారా? ఒకటికి మించి బెనిఫిట్స్ ఇచ్చే పథకం కావాలనుకుంటే మీకు మ్యూచువల్ ఫండ్స్ ఫ్రీడమ్ సిప్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇటీవలి కాలంలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫ్రీడమ్ సిప్ లో రెండు రకాల బెనిఫిట్స్ ఉంటాయి. అధిక రాబడి అందించడంతో పాటు నెల నెలా పెన్షన్ అందుకోవచ్చు. ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.ప్రధానాంశాలు:మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేందుకు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి ఒకేసారి పెద్ద మొత్తంలో లంప్‌సమ్ ఇన్వెస్ట్‌మెంట్ చేయడం. రెండోది సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%వాఎర్వఫ్ఱష ×అజవర్ఎవత్ాశ్రీఖఅ%) ద్వారా నెల నెల కొద్ది కొద్దిగా పెట్టుబడి పెట్టడం. ఇటీవలి కాలంలో చాలా మంది సిప్ పెట్టుబడులు పెడుతూ మంచి రాబడులు అందుకుంటున్నారు. రూ.500 నుంచి ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. దీర్ఘకాలంలో అధిక రాబడులు అందుకోవచ్చు. అలాగే మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్ (%ూఔూ%) సైతం ఉంటుంది. ఇందులో ఇన్వెస్ట్ చేసి నిర్దేశిత సమయం తర్వాత నెల నెలా పెన్షన్ తీసుకోవచ్చు. అయితే, ఈ రెండు బెనిఫిట్స్‌ని ఒకే స్కీమ్ ద్వారా పొందవచ్చు. కొన్ని మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.ఐసీఐసీఐ బ్యాంక్ కొద్ది రోజుల క్రితం ఫ్రీడమ్ సిప్ పేరుతో కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ రెండూ కలిసి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేసేందుకు ఒక నిర్దిష్ట కాల వ్యవధిని ఎంచుకోవాలి. 8 ఏళ్లు, 10 ఏళ్లు, 12 ఏళ్లు, 15 ఏళ్లు ఇలా మీకు నచ్చిన టెన్యూర్ ఎంచుకోవాలి. ఈ టెన్యూర్ వరకు మీకు నచ్చిన మొత్తంలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పొదుపు చేసుకుంటూ వెళ్లాలి. సాధారణంగా టెన్యూర్ ముగిసిన తర్వాత మీ కార్పస్ మొత్తం తిరిగి వచ్చేస్తుంది. కానీ, ఫ్రీడమ్ సిప్ ఎంచుకుంటే ఒకేసారి కార్పస్ ఇవ్వకుండా దానికి సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ అప్లయ్ అవుతుంది.అంటే మీ సిప్ టెన్యూర్ పూర్తయిన తర్వాత ఒకేసారి డబ్బులు తీసుకోకుండా మీ అవసరాలకు అనుగుణంగా నెలవారీగా నిర్దిష్ట మొత్తాన్ని తీసుకోవచ్చు. దీన్నే సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ అంటారు. మిగిలిన సొమ్ములను ఇతర స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. ఇలా మీ డబ్బులపై మళ్లీ రాబడి వస్తుంటుంది. దీంతో మీకు డబుల్ బెనిఫిట్ కలుగుతుంది. మీ అవసరాలకు తగినట్లుగా నెల నెలా డబ్బులూ వస్తాయి. బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లి.. వేల కోట్లకు అధిపతిగా!నెలకు రూ.10 వేల పెన్షన్ ఎలా?ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం చూసుకుంటే నెలకు రూ.10 వేల పెన్షన్ ఎలా రావాలో తెలుసుకోవచ్చు. మీరు 8 ఏళ్ల పాటు నెలకు రూ.10 వేలు సిప్ చేశారు అనుకుందాం. మీ మెచ్యూరిటీ టెన్యూర్ మిగిసిన తర్వాత మీకు నెల కు రూ.10 వేలు వెనక్కి తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతకన్నా తక్కువా లేదా ఎక్కువ సైతం ఎంచుకోవచ్చు. ఒక వేళ మీరు 10 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుంటే నెలకు రూ. 15 వేల చొప్పున %ూఔూ% తీసుకోవచ్చు. ఇదే ఫార్ములాను 30 ఏళ్ల వరకు కొనసాగించినట్లయితే నెలకు రూ.1.20 లక్షల వరకు అందుకోవచ్చు.బండ తిరుపతిరచయిత గురించిబండ తిరుపతిబండ తిరుపతి సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ రోజూ బిజినెస్ రంగానికి సంబంధించిన వార్తలు రాస్తుంటారు. పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లు, బంగారం వెండి ధరలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందిస్తుంటారు. తిరుపతికి జర్నలిజంలో ఐదేళ్లకుపైగా అనుభవం ఉంది. గతంలో ప్రముఖ మీడియా సంస్థల్లో బిజినెస్, నేషనల్, స్పోర్ట్స్ డెస్కుల్లో పనిచేశారు.... మరింత చదవండి

## పాండే బ్యూటీ సారీ
# సర్ ప్రైజ్ సంథింగ్ స్పెషల్!

నేటితరంలో స్పీదున్న భామగా అనన్య పాండే పేరు ఎంతో పాపులరైంది. నటవారసుల్లో అనన్య యూనిక్ బ్యూటీ అనిపించింది.నేటితరంలో స్పీదున్న భామగా అనన్య పాండే పేరు ఎంతో పాపులరైంది. నటవారసుల్లో అనన్య యూనిక్ బ్యూటీ అనిపించింది. వ ం ు న



ఫోటోషూట్లతో అమ్మడు నిత్యం నెట్టింట వైరల్ అవుతుంటుంది. అనుభవం కొద్ది రాటు దేల్తారు అన్నట్లు అనన్య కూడా ఫ్యాషన్ వరల్డ్ లో అలాగే రాటుదేలుతోంది. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ వేస్తుంది. ఇప్పటికే సెగలు పుట్టించే ఫోటోలతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టించింది. తాజాగా ట్రెడీషనల్ దుస్తుల్లోనూ తానేం తక్కువ కాదని ప్రూవ్ చేసింది. ఇదిగో ఇక్కడిలా డిజైనర్ చీరలో అనన్యా అంతులేని అందంతో అలరించింది. ఇక్క క్షణం పాటు ఆమె అనన్యా? చూస్తున్నకళ్లు అనన్యనే చూస్తున్నాయా? అన్నంత ఆశ్చర్యానికి గురిచేసేంత అందంగా ముస్తాబైంది. షోల్డర్ లెజ్ డిజైనర్ చీరలో అనన్య అలంకరణ సంథింగ్ స్పెషల్ గా ఆకట్టుకుంటుంది.ఓ అవార్డు ఫంక్షన్ కోసం అమ్మడు ఇలా ముస్తాబైంది. భుజాలపై వేసుకోవాల్సిన పైట కొంగును చేతులపై వేసుకుని చీర బ్యూటీలో సంథిగ్ స్పెషల్ అనిపించింది. ఇక అమ్మడు మ్యాకప్ ముస్తాబైన విధానం గురించి చెప్పాల్సిన పనిలేదు. అలంకరణలో నాకెవ్వరూ పోటీ అన్నట్లే ముస్తాబైంది. వివిధ భంగిమల్లో అమ్మడు ఇచ్చిన ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అమ్మడి బ్యూటీకి నెటి జనులంతా ఫిదా అవుతున్నారు. తమస్టైల్లో కామెంట్లతో ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక బాలీవుడ్ లో అమ్మడి కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు.తెలుగులో లైగర్ ఫ్లాప్ అయిన అనంతరం అక్కడ ఏమాత్రం సమయం వృద్థా చేయకుండా బాలీవుడ్ కి వెళ్లిపోయింది. లక్కీగా అవకాశాలు బాగానే అందుకుంది. ఇప్పుడిప్పుడే సక్సెస్ బ్యూటీగా పికప్ అవుతుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో రెండు..మూడు సినిమాలున్నాయి.

# రష్మికలో ఈ కొత్త కోణం చూశారా?



పుష్పలో శ్రీవల్లిని, గీత గోవిందంలో గీతను అంత తేలిగ్గా మర్చిపోగలరా? అలాగే ఇప్పుడు మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక మందన లుక్స్ ని మర్చిపోవడం కూడా కుదరదు. పుష్పలో శ్రీవల్లిని, గీత గోవిందంలో గీతను అంత తేలిగ్గా మర్చిపోగలరా? అలాగే ఇప్పుడు మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక మందన లుక్స్ ని మర్చిపోవడం కూడా కుదరదు. ఇదిగో అందుకు ఎగ్జాంపుల్ ఈ కొత్త ట్రెండీ లుక్. కావాలంటే మీరే చూడండి. రష్మికను ఇలా కొత్తగా ట్రెండీగా చూడడం ఇదే మొదటి సారి కాకపోవచ్చు.. కానీ ఈసారి తనలో రెబలిజం హద్దుమీరింది. పాశ్చాత్యధోరణి పరాకాష్టలో కనిపిస్తోంది. అయితే దీనికి కారణం లేకపోలేదు. అది డిజైన్ చేసింది పాశ్చాత్య డిజైనర్ కాబట్టి.. అందుకు సంబంధించిన మూలాలు ఈ డిజైనర్ డ్రెస్ లో ఉన్నాయి. రష్మిక మందన్న మిలన్లో ప్రజలకు మత్తెక్కిస్తోంది. అక్కడ ఫ్యాషన్ ఈవెంట్లలో ఈ భామ చాలా సరదాగా గడుపుతోంది. శనివారం మిలన్ ఫ్యాషన్ వీక్ ఆఫ్టర్ పార్టీకి రష్మిక హాజరయ్యారు. ఈ సందర్భంగా రష్మిక ధరించిన స్పెషల్ డ్రెస్ ఈవెంట్ కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరిలోను రష్మిక షో స్టాపర్ గా నిలిచింది. ఇంతకీ దీనిని డిజైన్ చేసినది ఎవరు? అంటే రష్మికతో పాటు ఫోటోల్లో కనిపించిన ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్ డోనాటెల్లా వెర్సాస్. వెర్సాస్ ప్రస్తుత చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ అయిన డోనాటెల్లా, రష్మిక సహా ప్రపంచం నలుమూలల నుండి ప్రముఖులు ఈ ఆఫ్టర్ పార్టీలో పాల్గొనగా..స్పాట్ లో రష్మిక హైలైట్ అయింది. రష్మిక అద్భుతమైన ఐవరీ బ్లేజర్ డ్రెస్, గ్లామ్ మేకప్‌లో కనిపించింది. డోనాటెల్లా తన ప్రక్కనే ఉండి నవ్వుతూ పోజులిచ్చింది. షేర్ అయిన ఫోటోల రంగులరాట్నంలో హ్యుంజిన్, నార్మానీ, జిగి హడిద్, గియాకోమో జార్జియో, బీట్రైస్ వెంద్రామిన్, నవా మౌ , డెనిస్ కాపెజ్జా, జీన్ గల్లాఘర్ లాంటి ప్రముఖులు ఉన్నారు. డోనాటెల్లా టైమ్‌లైన్‌లో రష్మిక పోస్ట్ ని చూసి దక్షిణాది సినీప్రియులు సంతోషించారు. నేను ఆమెకు అభిమానిని కాదు కానీ తన గురించి చాలా గర్వపడుతున్నాను. ఆమె ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చింది. మోడలింగ్ చేసింది.. సినిమాల్లో నటించడానికి ప్రయత్నించింది. చాలా అనవసరమైన ద్వేషాన్ని ఎదుర్కొంది. కానీ ఆమె పట్టించుకోలేదు. చాలా భాషలు నేర్చుకుంది. నటనలో కష్టపడి ఇప్పుడు ఈ స్థాయికి ఎదిగింది. అన్నింటికీ తన కష్టమే కారణం. ఆమె సాధించడానికి ఇంకా చాలా మంచి విషయాలు ఉన్నాయని అనుకుంటున్నాను. నేను ఆమెకు మంచి జరగాలని కోరుకుంటున్నాను.. అని రెడ్డిట్‌లో ఒక వ్యక్తి రాశాడు. ఈ అమ్మాయికి ఆకాశమే హద్దుఅని ఒకరు రాసారు. కొరియన్ల మధ్య భారతీయతను రష్మిక ఆవిష్కరించిందని ఒకరు ప్రశంసించారు. రష్మిక రెబలిజం హద్దు మీరుతోంది అంటూ ఒక ఫ్యాషన్ ప్రియుడు సరదాగా వ్యాఖ్యానించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... విక్కీ కౌశల్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చారిత్రాత్మక చిత్రం %-%ఛావా%-%లో రష్మిక కనిపించనుంది. తదుపరి ధనుష్- నాగార్జున అక్కినేనితో కలిసి కుబేర లోను కనిపించనుంది. ది గర్ల్‌ఫ్రెండ్ లో ధీక్షిత్ శెట్టితో స్క్రీన్‌ను పంచుకుంటుంది. డిసెంబరు 6న థియేటర్లలో విడుదల కానున్న పుష్ప: ది రూల్ సినిమా కోసం అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# .కొడితే కోట్లొచ్చి పడాల్సిందే..!

ఇలా తెలుగు నుంచి 3, తమిళ్ నుంచి రెండు భారీ సినిమాలు పాన్ ఇండియా రేసులో తమ సత్తా చాటేందుకు వస్తున్నాయి. 2024 లో ఇప్పటివరకు సినిమాల పండగ ప్రేక్షకులకు సగం సంతృప్తినే అందించిందని చెప్పొచ్చు. ఐతే రాబోతున్న మూడు నాలుగు నెలల్లో కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ అందించేందుకు భారీ సినిమాలు సిద్ధంగా ఉన్నాయి. తెలుగు, తమిళం నుంచి రాబోతున్న పాన్ ఇండియా సినిమాలపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ముందుగా ఈ నెల చివరన అంటే మరో ఐదురోజుల్లో ఎన్టీఆర్ దేవర ఆగమనం జరుగుతుంది. కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కిన దేవర మొదటి పార్ట్ భారీ టార్గెట్ తో వస్తుంది. క్రేజీ కంటెంట్ సినిమా ట్రైలర్ ఇంప్రెస్ చేయగా రీసెంట్ గా సినిమా చూసిన సెలబ్రిటీస్ కొందరు సినిమా నెక్స్ట్ లెవెల్ అనేస్తున్నారు. ఇక పాన్ ఇండియా లెవెల్ లో దేవర సంచలనాలు సృష్టించేందుకు వస్తుంది. అక్టోబర్ 10 దసరా రేసులో సూపర్ స్టార్ రజిని వేటయ్యన్ కూడా భారీ అంచనాల మధ్య వస్తుంది. ఈ సినిమాను టీ జే జ్ఞానవెల్ డైరెక్ట్ చేశారు. రజినీతో పాటు అమితాబ్, రానా, ఫాహద్ ఫాజిల్ నటించడంతో సినిమాపై అంచనాలు నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. సూర్య హీరోగా శివ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కంగువ మీద కూడా భారీ హైప్ ఏర్పడింది. పాన్ ఇండియా లెవెల్ లో నవంబర్ 14న ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాతో సూర్య భారీ కమర్షియల్ హిట్ కొట్టాలని చూస్తున్నారు. సినిమాలో విలన్ గా యానిమల్ స్టార్ బాబీ డియోల్ నటించడం కలిసి వచ్చే అంశమని చెప్పొచ్చు. ఇక డిసెంబర్ రేసులో పుష్ప రాజ్ వస్తున్నాడు. పుష్ప 1 సెన్సేషనల్ హిట్ అవ్వడంతో పుష్ప 2 మీద భారీ క్రేజ్ ఏర్పడింది. సుకుమార్ ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా పుష్ప 2 ని




తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. డిసెంబర్ 6న పుష్ప 2 వస్తుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ బజ్ బాగుంది. సినిమా అనుకున్నట్టు ఉంటే మాత్రం ఊహించని విధంగా వసూళ్లు రాబట్టే ఛాన్స్ ఉంది. డిసెంబర్ చివర్లో క్రిస్మస్ రేసులో రామ్ చరణ్ గేమ్ చేంజర్ వస్తుంది. శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై కూడా మెగా ఫ్యాన్స్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. ఇలా తెలుగు నుంచి 3, తమిళ్ నుంచి రెండు భారీ సినిమాలు పాన్ ఇండియా రేసులో తమ సత్తా చాటేందుకు వస్తున్నాయి. ఈ సినిమాలతో కోట్లు కుమ్మేసేందుకు సిద్ధం అవుతున్నారు స్టార్స్. మరి వీటిలో ఏది అంచనాలను మించి ఆడుతుంది. ఏ సినిమా ప్రేక్షకులను నిరాశ పరుస్తుంది అన్నది చూడాలి.

# సోదరుడి పెళ్లిలో సమంత సైలెంటుగా

ఇంతలోనే ఇప్పుడు సమంత తన సోదరుడు డేవిడ్ వివాహానికి ఎటెండయింది. అందుకు సంబంధించిన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో సామ్ తాజా వ్యవహారం బయటికి వచ్చింది. సమంతా రూత్ ప్రభు కెరీర్-వ్యక్తిగత జీవిత ప్రయాణం గురించి తెలిసిందే. ఒడిదుడుకులు ఎన్ని ఉన్నా భగీరథ ప్రయత్నంతో అనుకున్నది సాధించుకుంటోంది సామ్. తన పట్టుదల, హార్డ్ వర్క్ అభిమానులకు స్ఫూర్తినిస్తోంది. సమంత ప్రస్తుతం సొంత బ్యానర్ లో 'బంగారం' అనే సినిమా చేస్తోంది. అదే సమయంలో రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్న 'రక్త్ బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్ లోను నటిస్తోంది. తుంబాడ్ ఫేం అనీల్ బార్వే దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. కెరీర్ పరంగా తిరిగి బిజీ బిజీగా మారుతోంది. క్రేజీ కంటెంట్ ఇంతలోనే ఇప్పుడు సమంత తన సోదరుడు డేవిడ్ వివాహానికి ఎటెండయింది. అందుకు సంబంధించిన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో సామ్ తాజా వ్యవహారం బయటికి వచ్చింది. ఈ పెళ్లిలో సమంత అద్భుతమైన పర్పుల్ శాటిన్ గౌనులో కనిపించింది. పెళ్లిలో ప్రకాశవంతమైన సమంత రూపాన్ని అభిమానులు ప్రశంసించారు. ఈ పెళ్లి నుంచి సమంత ఫోటోగ్రాఫ్స్ ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. కొందరు బంధుమిత్రులతో కలిసి సమంత ఫోటోలు దిగినవి ఇందులో ఉన్నాయి. ఈ ఫోటోలను సామ్ షేర్ చేసిన వెంటనే అభిమానులు కామెంట్ సెక్షన్‌లో ప్రేమను కురిపించారు. ఒకరు "హోలీ మోలీ" అని... 'మీరు డ్రాప్ డెడ్ గార్జియస్' అని అభిమానులు ప్రశంసించారు. 'ది గార్జియస్ గర్ల్ ఇన్ ది సెషన్' అని మరొక అభిమాని ప్రశంసించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే..



కొద్దిపాటి విరామం తర్వాత సమంత రూత్ ప్రభు తిరిగి సెట్స్ లోకి వచ్చారు. ఆదిత్య రాయ్ కపూర్‌తో కలిసి తన కొత్త టీవీ సిరీస్ రక్త్ బ్రహ్మండ్ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. అనీల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తుంబాడ్ లాంటి జాతీయ అవార్డ్ సినిమాని తెరకెక్కించిన అనిల్ బార్వే దర్శకత్వంలో డి2ఆర్ ఫిల్మ్స్ లో 'ది ఫ్యామిలీ మ్యాన్' సృష్టికర్తలు రాజ్ డికె ఈ సిరీస్ ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే అధికారికంగా చిత్రీకరణ ప్రారంభమైంది. ప్రతిభావంతులైన తారాగణంలో సమంతా, ఆదిత్య రాయ్ కపూర్‌లతో పాటు అలీ ఫజల్ , వామికా గబ్బి నటిస్తున్నారు.



# 'దేవర' వచ్చే వరకు మత్తు తగ్గేదే లే..!

రూ.12 కోట్ల షేర్ ను ఇప్పటికే రాబట్టిన ఈ సినిమా తాజా వీకెండ్ కు మొత్తం రూ.15 కోట్ల షేర్ కి చేరే అవకాశాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో భారీ బడ్జెట్ సినిమాలకు, పెద్ద హీరోల సినిమాలతో పాటు చిన్న హీరోల సినిమాలు, లో బడ్జెట్ కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలు సైతం భారీ వసూళ్లు రాబడుతూ విషయం తెల్సిందే. గత నెలలో వచ్చిన ఆయ్, కమిటీ కుర్రాళ్లు బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. ఈ నెలలో మత్తు వదలరా 2 సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సినిమా 8 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. నాలుగు రోజుల్లోనే రూ.8.5 కోట్ల వసూళ్లు నమోదు చేయడంతో ఇప్పటికే భారీ స్థాయిలో లాభాలు దక్కినట్లుగా సమాచారం అందుతోంది.క్రేజీ కంటెంట్ బాక్సాఫీస్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం మత్తు వదలరా 2 సినిమా పాతిక కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ను రాబట్టింది. రూ.12 కోట్ల షేర్ ను ఇప్పటికే రాబట్టిన ఈ సినిమా తాజా వీకెండ్ కు మొత్తం రూ.15 కోట్ల షేర్ కి చేరే అవకాశాలు ఉన్నాయి. యూఎస్ లోనూ ఈ సినిమా ఈ వీకెండ్ కి మిలియన్ డాలర్ల క్లబ్ లో చేరే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇప్పటి వరకు సినిమా భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. వచ్చే వీక్ డేస్ లోనూ మినిమంగా వసూళ్లు రాబట్టినా నిర్మాతలకు, బయ్యర్లకు భారీ లాభాలు దక్కడ ఖాయం అనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. ఈ మధ్య కాలంలో వచ్చిన చిన్న సినిమాల్లో ఈ స్థాయి వసూళ్లు సాధించడం కేవలం మత్తు వదలరా 2 సినిమాకే చెల్లింది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సత్య కామెడీ కి ఫిదా అయిన ప్రేక్షకులు సినిమా పై పాజిటివ్ రెస్పాన్స్ ఇవ్వడంతో పాటు మెగాస్టార్ చిరంజీవి, మహేష్ బాబులు సైతం సినిమా బాగుందని రివ్యూలు ఇవ్వడం వల్లే ఈ స్థాయిలో సినిమాకు వసూళ్లు నమోదు అవుతున్నాయి. పైగా ఈ సినిమా ట్రైలర్ ను రెబల్ స్టార్ ప్రభాస్ చేతుల మీదుగా విడుదల చేయించడం వల్ల మంచి క్రేజ్ క్రియేట్ అయింది. అందుకు తగ్గట్లుగా సినిమా ఉండటంతో వసూళ్లు భారీగా నమోదు అవుతున్నాయి. ఈ నెల 27న దేవర సినిమా వచ్చే వరకు మత్తు వదిలేలా లేదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. శ్రీ సింహా హీరోగా సత్య ముఖ్య పాత్రలో నటించిన ఈ సినిమాలో జాతిరత్నాలు ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటించింది. మత్తు వదలరా సినిమాకు సూపర్ హిట్ టాక్ వచ్చిన నేపథ్యంలో సీక్వెల్ గా మత్తు వదలరా 2 సినిమా ను తీయడం జరిగింది. ఇప్పుడు సీక్వెల్ కి సైతం మంచి టాక్ వచ్చిన నేపథ్యంలో మరో ఆలోచన, అనుమానం లేకుండా మత్తు వదలరా 3 సినిమా చేసేందుకు దర్శకుడు రితేష్ రానా సిద్ధం అవుతున్నాడు. యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా మంచి కామెడీతో సినిమాను రూపొందించడం ఈయనకు చెల్లింది. అందుకే మత్తు వదలరా 3 సినిమా సైతం భారీ వసూళ్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.